సంపుటి 7, సంచిక 09

నవంబర్ 01 - 15, 2026

ఉచిత పంపిణీ కోసం

న్యూ ఇండియా సమాచార్

దీపావళి ప్రత్యేక సంచిక

"స్థానికం కోసం నినాదం"


దేశ సంకల్పంగా మారిన పిలుపు

పన్నెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన 'స్థానిక ఉత్పత్తులకే ప్రాధాన్యం' నినాదం.. దేశ సంకల్పంగా మారి 140 కోట్ల మంది భారతీయుల హృదయాల్లో ప్రతిధ్వనించింది. మట్టి ప్రమిదల నుంచి సెమీ కండక్టర్ చిప్‌ల వరకు, ఖాదీ నుంచి బ్రహ్మోస్ క్షిపణుల వరకు.. భారతీయుల ఆకాంక్షలన్నింటికీ విస్తరించి దేశ ఆర్థిక పునాదుల నుంచి జాతీయ భద్రతాపరమైన విభాగాలన్నింటినీ శక్తిమంతం చేసింది.

















Follow Us @NISPIBIndia


యునెస్కో తాత్కాలిక జాబితాలో సరికొత్తగా ఐదు భారతీయ ప్రదేశాలు

వైవిధ్యభరిత వారసత్వ చిహ్నాలు

యునెస్కో తాత్కాలిక జాబితాలో మన దేశ వారసత్వానికి చిహ్నంగా నిలిచే ఐదు కొత్త స్థలాలు, ప్రతిపాదనలకు స్థానం లభించింది. దీంతో ఆ జాబితాలో ఉన్న మొత్తం భారతీయ స్థలాల సంఖ్య 78కి చేరింది. నూతనంగా జోడించిన ప్రదేశాల్లో బాగ్ గుహలోని బౌద్ధుల కాలం నాటి కుడ్య చిత్రాలు, చంబల్ లోయలోని దేవాలయాల సముదాయం, గుప్తుల కాలం నాటి ఉదయగిరి గుహలు, జిన్నోర్‌గఢ్‌కు చెందిన గిరిజన వారసత్వ స్థలాలు ఉన్నాయి. ఈ ప్రదేశాలన్నీ సమున్నతమైన భారతీయ నాగరికతా వారసత్వాన్ని, జాతీయ గుర్తింపును ప్రతిబింబిస్తాయి. భారతీయ వారసత్వాన్ని పరిరక్షించి, ప్రపంచానికి వాటిని పరిచయం చేయాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టికి ఈ పురోగతి అద్దం పడుతోంది.




భారత్-దక్షిణాఫ్రికా బహుళ జాతీయ ప్రతిపాదన, సత్యాగ్రహ ప్రదేశాలు



బాగ్ గుహల్లోని చిత్రాల్లో బౌద్ధుల కాలం నాటి కుడ్య చిత్రాలు



గుప్తుల కాలం నాటి ఉదయగిరి గుహలు



జిన్నోర్‌గఢ్ గిరిజన వారసత్వ సంపద



చంబల్ లోయలోని దేవాలయాల సముదాయం

న్యూ ఇండియా సమాచార్

సంపుటి 7, సంచిక 09 | నవంబర్ 16-31, 2026

సంపాదకులు

ధీరేంద్ర ఓఝా

ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,

పత్రికా సమాచార కార్యాలయం,

న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్

సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్

పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్

అఖిలేష్ కుమార్

చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు

సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)

రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)

నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

సీనియర్ డిజైనర్

ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్

సత్యమ్ సింగ్

అనిల్ కుమార్



13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి

https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:

https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

లోపలి పేజీల్లో....



ముఖపత్ర కథనం

"స్థానికం కోసం నినాదం"

"స్థానికం కోసం నినాదం" భారతీయులందరినీ మమేకం చేసిన పిలుపు

స్వయం-సమృద్ధి అనే జ్యోతితో వెలిగించిన కారణంగా ఈ ఏడాది దీపావళి వెలుగులు అత్యంత ప్రత్యేకమైనవి. ఒకప్పుడు "మన్ కీ బాత్" ద్వారా అందించిన "స్థానికం కోసం నినాదం" ప్రతిధ్వని నేడు ఒక మహావృక్షంగా మారింది. తన కళాకారుల నైపుణ్యాల పట్ల గర్విస్తూ భారతదేశం 2047 నాటికి "వికసిత్ భారత్"కు పునాదులు వేసిన ఈ మధుర క్షణంలో వస్తున్న ఈ దీపావళి మరింత ప్రత్యేకత సంతరించుకుంది. ఈ దీపావళి పర్వదినాన వెలిగించే పతి దీపం, ఇచ్చే ప్రతీ కానుక, చేసే ప్రతీ కొనుగోలు ఒక పండుగ వేడుక కన్నా విశిష్టమైనది. అది స్వదేశీ, స్వయం-సమృద్ధ, సుసంపన్న భారత్ కోసం 140 కోట్ల మంది భారతీయుల ఉమ్మడి సంకల్పానికి చిహ్నం. |14-29

సంక్షిప్త సమాచారం |4-5

ఎంఎస్ఎంఇల కోసం రూ.10,000 కోట్ల నిధి
ఐటిఎల్ఏ స్థాపనకు కేంద్ర కేబినెట్ ఆమోదం |6-7

డిజిటల్ అనుసంధానత: భవిష్యత్తుకు కొత్త దిశ
ఇండియా మొబైల్ కాంగ్రెస్ 10వ సదస్సులో పిఎం నరేంద్ర మోదీ ప్రసంగం |32-33

ప్రజా కేంద్రీకృత పాలన: సుపరిపాలనకు నాణ్యతా ప్రమాణం
మూడు ప్రధాన మంత్రాలను ఆవిష్కరించిన పిఎం నరేంద్ర మోదీ: ప్రజా కేంద్రీకృత ఆలోచనా ధోరణి, క్రియాశీలత, సుపరిపాలన |34-35

గిరిజన సమాజ అభ్యున్నతి... తమ వారసత్వమే వారధిగా భవిష్యత్ తరాలకు స్ఫూర్తి
పిఎం జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌కు మూడేళ్లు |36-37

సాధికారత కల్పించే శక్తి
బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌ను ఉద్దేశించి పిఎం నరేంద్ర మోదీ ప్రసంగం |38-39

ఆసియా క్రీడోత్సవాలు 2026: అద్భుత ప్రయాణం, చిరస్మరణీయ విజయాలు
21 స్వర్ణ, 27 రజత, 37 కాంస్య పతకాలతో.. భారత్ పతకాల వేటలో నాలుగో స్థానం |40-42

లద్దాఖ్ ప్రగతి, అభివృద్ధిలో మరో అధ్యాయం
రూ. 3,350 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించిన పిఎం నరేంద్ర మోదీ |43

వ్యక్తిత్వం: డాక్టర్ పద్మావతీ బందోపాధ్యాయ్
భారతదేశ తొలి మహిళా ఎయిర్ మార్షల్ |47

నివాళి: నానా పటేకర్‌కు వీడ్కోలు |48

ప్రజాసేవ బాటలో దేశ ప్రజలకు 25 సంవత్సరాల సేవ

నవ భారత సంఘటిత బలానికి చిహ్నం



"మేం ఏదైనా సాధించగలం" అనే స్ఫూర్తి నవ భారత సంఘటిత బలానికి చిహ్నమని పిఎం నరేంద్ర మోదీ తన ప్రసంగంలో వివరించారు. |8-13

భారత పైలట్ సాహసం

భారతీయులు ప్రాణ సంరక్షకులే ప్రాణ భక్షకులు కాదు



భారతీయ పైలట్ స్మిత్ మచ్చార్‌తో వీడియో కాల్ ద్వారా మాట్లాడిన పిఎం నరేంద్ర మోదీ ఆయన సాహసాన్ని, సమయ స్ఫూర్తిని ప్రశంసించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.... |30-31



వారసత్వం, భవిష్యత్తుకు తోడ్పాటు

ప్రగతి కోసం ఆకాంక్షలు

తమిళనాడులో రూ.13,000 కోట్ల విలువ గల ప్రాజెక్టులను ప్రారంభించిన పిఎం నరేంద్ర మోదీ; బ్రెయిన్ రీసెర్చ్ సెంటర్ దేశ ప్రజలకు అంకితం |44-46

Published: Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication

Communication Address : Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.

E-Mail : response-nis@pib.gov.in, RNI No. : DELTEL/2020/78829

సంపాదకీయం...

ఈ దీపావళికి స్వదేశీ ఉత్పత్తులతో మీ లోగిళ్ళకు దివ్వెల వెలుగులు

హృదయపూర్వక నమస్కారాలు,

పండుగల సీజన్ దగ్గరవుతున్న కొద్ది ప్రతీ ఇల్లూ పండుగ స్ఫూర్తితో కళకళలాడుతోంది. మార్కెట్లను అలంకరిస్తున్నారు. కుటుంబాలు కొనుగోళ్ల జాబితాలు తయారు చేస్తున్నాయి. బయటకు వెళ్లడం, దీపావళి కోసం మట్టి ప్రమిదలు కొనుగోలు చేయడం మన బాల్యదశలో బాగా గుర్తుండిపోయిన అనుభవాల్లో ఒకటి. కుమ్మరులు తయారుచేసే ప్రతి మట్టి ప్రమిద వెలుగును మించిన ఆనందం ఇస్తుంది. అది వారి కఠిన శ్రమకు, అందులో పెట్టుబడిగా పెట్టిన వారి ఆశలకు చిహ్నం.

ఈ దీపావళి అందించే సందేశం మరింత విశేషాన్ని సంతరించుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఆ సందర్భంగా "మేం దాన్ని సాధించగలం" అన్న సంకల్పంతో "వికసిత్ భారత్" లక్ష్యాన్ని సాధించాలని ప్రధాన మంత్రి ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. స్వదేశీ మంత్రం మూలస్తంభంగా 2047 నాటికి వికసిత్ భారత్ సాధించే ప్రయాణంలో స్వయం-సమృద్ధి కీలకంగా నిలుస్తుంది. "స్థానికం కోసం నినాదం" ఇప్పుడు ఒక నినాదం స్థాయి నుంచి మన రోజువారీ జీవితాల్లో భాగంగా మారింది.

ఒక్కసారి ఆలోచించండి-మనం చేసే చిన్న కొనుగోలు ఒక కళాకారుని ఇంటిలో దీపాన్ని వెలిగిస్తుంది. అందుకే మనం దేశీయంగా తయారైన వస్తువులనే కానుకలుగా అందించాలి. మన దుస్తులు దేశంలో నేసినవై ఉండాలి. మనం చేసే అలంకరణలన్నీ భారతదేశంలో తయారైన ఉత్పత్తులే అయి ఉండాలి. భారతదేశంలో ఉత్పత్తి అయిన వరుస దీపాలు, కొవ్వొత్తులతోనే మన దీపాలు ప్రకాశించేలా చూద్దాం. మనం దేశీయంగా తయారుచేసిన కానుక ఇచ్చినట్లయితే మీరు తీయదనాన్ని పంచుకోవడమే కాదు...మీకు ప్రియమైన వారితో ఒక వెచ్చని అనుబంధాన్ని, ఆదరభావాన్ని పంచుకున్నట్లవుతుంది.

మన తనువు, మనసు, అంతరాత్మలోని ప్రతి అణువునా స్వదేశీ స్ఫూర్తిని నింపాలి. ఈ పండుగల వేళ మనం "స్వదేశీ" అని గర్వంగా చాటిచెప్పాలి. మన వల్లించే ఏకైక మంత్రం ''స్థానికం కోసం నినాదం''. ఒకే మార్గం "స్వయం-సమృద్ధి". ముందున్న ఏకైక లక్ష్యం వికసిత్ భారత్. అందుకే ఈ పండుగ సంచికలో "స్థానికం కోసం నినాదం" అంశాన్ని ముఖపత్ర కథనంగా ప్రచురిస్తున్నాం.

జన సేవ నుంచి రాష్ట్ర సేవ వరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రయాణం పూర్తవుతున్న సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక కథనం ఈ సంచికలోని ఆకర్షణల్లో ఒకటి. "వ్యక్తిత్వ" విభాగంలో భారత తొలి మహిళా ఎయిర్ మార్షల్ డాక్టర్ పద్మావతీ బందోపాధ్యాయ జీవిత కథనం, కేంద్ర కేబినెట్ నిర్ణయాలు, గత 15 రోజుల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమాల వివరాలు కూడా ఈ సంచికలో ఉన్నాయి.

ఇక కవర్ పేజీ లోపలి భాగంలో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలాల తాత్కాలిక జాబితా కథనం, నవంబర్ 12వ తేదీ "పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్ దినోత్సవం" సందర్భంగా ప్రత్యేక కథనం కూడా ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు.

మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.



(ధీరేంద్ర ఓఝా)

హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికనుచదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.

https://newindiasamachar.pib.gov.in/

మెయిల్ బాక్స్





"న్యూ ఇండియా సమాచార్" పత్రిక: తాజా సమాచారానికి ఎంతో ఉపయోగకరం

నేను "న్యూ ఇండియా సమాచార్" పత్రిక క్రమం తప్పకుండా చదివే పాఠకుడిని. భారత ప్రభుత్వ పథకాలు, విధానాలు, కరెంట్ అఫైర్స్ వంటి అంశాలను ఎప్పటికప్పుడు తాజాగా తెలుసుకునేందుకు ఈ పత్రిక అత్యంత ఉపయోగకరం. దేశ ప్రగతిపై నా జ్ఞానాన్ని ఈ పత్రిక మరింతగా పెంచుతుంది. అలాగే విభిన్న అంశాలపై మెరుగైన అవగాహనకు, బాధ్యతాయుత పౌరుడుగా భాగస్వామి కావడానికి స్ఫూర్తిని అందిస్తుంది.

నివేష్ గోయల్
goyalnivesh98@gmail.com

కొత్త సంచిక కోసం ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటాను

"న్యూ ఇండియా సమాచార్" పత్రిక చదవడం నాకెంతో ఆనందదాయకం. కొత్త సంచిక కోసం ఎప్పుడూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటాను. ఈ పత్రిక చదివిన ప్రతీసారి భారతదేశ సాంస్కృతిక, మత భిన్నత్వం గురించి మరింతగా తెలుసుకుంటున్నాను. దీనికి తోడు ఈ పత్రిక భారతదేశ అభివృద్ధి సామర్థ్యాన్ని ప్రముఖంగా వెల్లడిస్తుంది. "వికసిత్ భారత్ 2047" లక్ష్యసాధన దిశగా అన్ని రంగాల్లో దేశం ఎంత వేగంగా పురోగమిస్తున్నదీ కూడా వివరిస్తుంది.

shivanshchouhan397@gmail.com

కరెంట్ అఫైర్స్ సమాచారానికి అద్భుత మాధ్యమం

ఒక ఉపాధ్యాయునిగా ఏదైనా నేర్చుకోవాలన్న ఉత్సాహం గల విద్యార్థులకు నిరంతరం జ్ఞానాన్ని పంచడం అత్యంత ప్రధానమని నేనెప్పుడూ నమ్ముతాను. "న్యూ ఇండియా సమాచార్" పత్రికను నేను క్రమం తప్పకుండా డౌన్‌లోడ్ చేసుకుంటూ ఉంటాను. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు, కరెంట్ అఫైర్స్ గురించిన సమాచారం ఇతరులతో పంచుకునేందుకు; "నవ భారతం"లో చోటు చేసుకుంటున్న పురోగతి గురించి విశ్వసనీయమైన సమాచారం పొందేందుకు ఇది ఒక అద్భుత మాధ్యమంగా నిలుస్తుంది.

ప్రదీప్ కుమార్ సాహు
pradeepgrasshopper@gmail.com

జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంచుకునేందుకు సహాయకారి

నేను "న్యూ ఇండియా సమాచార్" పత్రిక క్రమం తప్పకుండా చదువుతాను. ఇది చక్కని సమాచారాన్ని అందించడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి పథకాల వివరాలను అందిస్తుంది. నా వ్యక్తిగత వికాసంలోను; నాలోని జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంచడంలోను ఈ పత్రిక ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఈ పత్రికను చదవడం, తద్వారా కొత్త విషయాలు నేర్చుకోవడం రెండింటినీ నేను ఎంతో ఆనందిస్తాను.

భాస్కర్ సింగ్ మహర్
bhaskarmahar65@gmail.com

ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సీజీఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ - 110003

E-Mail: response-nis@pib.gov.in

సంక్షిప్త సమాచారం

వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) ఆధ్వర్యంలో ఇప్పుడు మొత్తం 375 రకాల పనులు చేపడతారు.

గతంలో అమలులో ఉన్న ఎంజిఎన్ఆర్‌జిఇజిపి పథకంలో భాగంగా 266 పనులు మాత్రమే నిర్వహించేవారు. కొత్త పథకంలో 38 ప్రత్యేక పనులను జోడించారు. తీవ్ర నష్టాలకు కారణమైన వాతావరణ సంబంధిత అంశాలు, వైపరీత్య నిర్వహణ నష్టాలను తీర్చడం కోసం ఈ పనులు డిజైన్ చేశారు.

డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వ్యవస్థలు, రూఫ్ టాప్ వాన నీటి సంరక్షణ, జల సంరక్షణ వంటి కొత్త పనులను వాటర్ సెక్యూరిటీ విభాగంలో చేర్చారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా చేపట్టే పనుల పరిధిని మరింతగా విస్తరిస్తూ నీటి సరఫరా మౌలిక వ్యవస్థల మరమ్మత్తులు, నిర్వహణ వంటి పనులను కూడా వాటికి జోడించారు. అలాగే ప్రభుత్వ భవనాల్లో దివ్యాంగుల కోసం మెట్లు, ర్యాంపుల నిర్మాణాన్ని కూడా ఈ పథకంలో భాగంగా చేపట్టేందుకు కొత్త షెడ్యూల్డులో స్పష్టమైన నిబంధనలు పొందుపరిచారు.

సమాజంలోని అన్ని వర్గాల పనులకు ఆమోదం

వ్యవసాయదారులు, సమాజంలో చిట్టచివరి వరుసలోని కుటుంబాలు, మహిళలు, గ్రామీణ యువతకు ఈ కొత్త నోటిఫికేషన్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలకు సంబంధించిన 181 పనులు, వ్యక్తిగత లబ్ధిదారులకు ప్రయోజనం కలిగించే 52 పనులు ఇందులో ఉన్నాయి. అంతేకాదు... అంత్యోదయ లేదా సమాజంలో చిట్టచివరి వరుసలో ఉన్న కుటుంబాలకు 107 పనులు కేటాయించారు. వీటితో పాటు ఈ జాబితాలో మహిళా సాధికారత కోసం 36 పనులు, యువత సాధికారత కోసం మరో 36 పనులు చేర్చారు.









భారతదేశంలో పేదరికం మరింత తగ్గుతుంది: ప్రపంచ బ్యాంక్

గత దశాబ్ది కాలంలో పేదరికాన్ని తగ్గించడంలో భారతదేశం విశేషమైన పురోగతి సాధించిందని ప్రపంచ బ్యాంక్ తన అక్టోబరు నివేదికలో తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని తగ్గించడంలో వేగవంతమైన పురోగతి సాధిస్తున్న దేశాల్లో భారతదేశం కూడా ఉంది. పేదరికం తగ్గింపు రేటు 2026 సంవత్సరంలోని 14.2 శాతం నుంచి 2028 నాటికి 12.1 శాతానికి తగ్గుతుందని అంచనా.

2011 నుంచి 2023 సంవత్సరాల మధ్య కాలంలో రోజుకి రూ.400 కన్నా తక్కువ ఆదాయంతో నివశిస్తున్న ప్రజల జనాభా 57.7 శాతం నుంచి 16.1 శాతానికి తగ్గిందని, తద్వారా 49.6 కోట్ల మంది ప్రజలు పేదరిక రేఖ ఎగువకు వచ్చారని ప్రపంచ బ్యాంక్ తెలియచేసింది. అంతేకాదు... దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్న వారి సంఖ్య కూడా ఇదే కాలంలో 27.1 శాతం నుంచి 2.6 శాతానికి తగ్గింది. ఉపాధి అవకాశాల పెరుగుదల ప్రత్యేకించి మహిళల ఉపాధి వృద్ధి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ఆహార ధాన్యాలు; స్థూల వ్యయ, వినియోగాల పెరుగుదల ఇందుకు కీలక చోదక శక్తిగా నిలిచాయి.

సూపర్ కంప్యూటింగ్ వ్యవస్థగా ఎదుగుతున్న భారత్

"డిజిటల్ ఇండియా"తో పాటుగా భారతదేశం తన డేటా సెంటర్లు, కృత్రిమ మేధ వ్యవస్థలను పటిష్ఠం చేస్తోంది. దేశంలో అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ మౌలిక వసతుల డిమాండును ఈ వ్యవస్థ మరింతగా పెంచుతుంది. భారతదేశం ప్రపంచంలో సుమారు 20 శాతం డేటాను సృష్టిస్తూ ఉంటుంది. కృత్రిమ మేధ, వాతావరణ సూచనలు, అంతరిక్ష పరిశోధన విభాగాలకు విశేషమైన కంప్యూటింగ్ సామర్థ్యాలు అవసరమవుతాయి. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం పరిశోధన సంస్థలకు సూపర్ కంప్యూటింగ్ వ్యవస్థల లభ్యతను విస్తరిస్తోంది. 2026 సెప్టెంబర్ నెలలో నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 68 పెటాఫ్లాప్‌ల ఉమ్మడి సామర్థ్యం గల 40 సూపర్ కంప్యూటర్లను ఏర్పాటు చేసింది. మొత్తం మీద దేశంలో 123 పెటాఫ్లాప్‌ల ఉమ్మడి సామర్థ్యం గల 50 సూపర్ కంప్యూటింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తేవాలన్నది లక్ష్యం.





క్యాన్సర్ ఔషదాలు మరింత చౌక;

వార్షికంగా రూ.2,500 కోట్లు ఆదా అవుతుందని అంచనా

నాన్ షెడ్యూల్డ్ యాంటి-క్యాన్సర్ ఔషధాలకు బ్రేడ్ మార్జిన్‌ను అంటే సరఫరా, రిటైల్ ధరల మధ్య వర్తింపచేసే వ్యత్యాసాన్ని గరిష్ఠ రిటైల్ ధరలో (ఎంఆర్‌పి) 30 శాతానికి పరిమితం చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది. ఈ చర్య వల్ల కొన్ని రకాల క్యాన్సర్ ఔషధాల ధరలు 70 శాతం వరకు తగ్గుతాయని, తద్వారా వార్షికంగా రూ. 2,500 కోట్లు ఆదా అవుతుందని అంచనా.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అత్యవసర "షెడ్యూల్డ్" క్యాన్సర్ ఔషధాల ధరలను నియంత్రిస్తోంది. ఇప్పుడు ఆ నియంత్రణ విధానాన్ని ఆ జాబితాలో లేని ఇతర క్యాన్సర్ ఔషధాలకు విస్తరింపచేయాలని భావిస్తోంది. ఫలితంగా ఆ పరిధి బ్రాండెడ్, జెనరిక్ ఔషధాలు; దేశీయంగా ఉత్పత్తి అయిన, దిగుమతి చేసుకునే ఔషధాలు; పేటెంటెడ్, నాన్-పేటెంటెడ్ ఔషధాలకు విస్తరిస్తుంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం ఆ ఔషధాల ధరలు సరఫరా వ్యవస్థ అంతటా 170 శాతం పెరుగుతోంది. కొన్ని ఔషధాల ధరలు 700 శాతం వరకు కూడా పెరిగిన సందర్భాలున్నాయి. 2019వ సంవత్సరంలో షెడ్యూల్డు చేయని 42 క్యాన్సర్ ఔషధాలపై లాభాల పరిమితులు విధించడంవల్ల 526 బ్రాండ్ల ఔషధాలపై ఎంఆర్‌పి 91 శాతం వరకు తగ్గింది. ఫలితంగా రోగులకు వార్షికంగా రూ.984 కోట్లు ఆదా అవుతుంది.

"సంచార్ సాథీ"తో పెరిగిన అవగాహన

రూ. 5,000 కోట్ల మోసాల నివారణ

సైబర్ నేరాలకు, ఆర్థికపరమైన మోసాలకు టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను దుర్వినియోగం చేయడాన్ని నివారించడం లక్ష్యంగా ప్రారంభించిన "సంచార్ సాథీ" పోర్టల్ ప్రజలను చైతన్యవంతం చేయడమే కాదు... రూ.5,000 కోట్లకు పైబడిన ఆర్థిక మోసాలను నిరోధించింది. 2023 సంవత్సరం మే నెలలో ప్రారంభించిన నాటి నుంచి ఈ పోర్టల్‌ను 30 కోట్ల మందికి పైగా సందర్శించారు. అంతేకాదు... 4 కోట్ల మందికి పైగా టెలికాం వినియోగదారులు తమ పేరిట ఉన్న మొబైల్ కనెక్షన్ల వివరాలు పరిశీలించేందుకు సంచార్ సాథీ సేవలను వినియోగించుకున్నారు.



పౌరుల కోసం సేవలు

- పోగొట్టుకున్న లేదా దొంగిలించిన ఫోన్లు: అన్ని నెట్‌వర్క్‌లలోని ఫోన్లను ట్రాక్ చేసి బ్లాక్ చేయవచ్చు. ఇప్పటి వరకు 14 లక్షలకు పైగా హ్యాండ్‌సెట్లను రికవరీ చేశారు.
- మీ పేరిట మొబైల్ కనెక్షన్లు: పౌరులు తమ పేరిట ఎన్ని మొబైల్ కనెక్షన్లు ఉన్నది పరిశీలించుకోవచ్చు. తద్వారా తమ పేరిట ఉన్న అనధికారిక కనెక్షన్లపై ఫిర్యాదు చేయవచ్చు.
- అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలు: ఇందులోని "చాక్షు" సదుపాయం ద్వారా యూజర్లు మోసపూరిత కాల్స్, ఎస్ఎంఎస్‌లు, వాట్సప్ మెసేజ్‌లను గుర్తించి ఫిర్యాదు చేయవచ్చు.



కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు

ఎంఎస్ఎంఇల కోసం రూ.10,000 కోట్ల నిధి

జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం విస్తరణ

చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ప్రత్యక్ష ఈక్విటీ పెట్టుబడిగా నిధులు అందించడం కోసం "ఎస్ఎంఇ గ్రోత్ ఫండ్" ఏర్పాటుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిధి ఆ రెండు రంగాల్లోనూ నూతన ఉత్తేజం నింపుతుంది. పరిశ్రమల విస్తరణకు, నూతన టెక్నాలజీలు అమలు పరిచేందుకు, ప్రపంచ మార్కెట్ల అనుసంధానతను మరింత మెరుగుపరిచేందుకు, మరిన్ని ఉపాధి అవకాశాల కల్పనకు ఈ నిధి దోహదపడుతుంది. దీనికి తోడు మరెన్నో ప్రతిపాదనలకు కూడా ఆమోదం లభించింది. వీటిలో జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం మరో ఐదు సంవత్సరాల పాటు కొనసాగింపు, ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ ఏర్పాటు వంటివి ఉన్నాయి.

నిర్ణయం: చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో (ఎస్ఎంఇ) ప్రత్యక్ష ఈక్విటీ పెట్టుబడిగా నిధులు అందించడం కోసం "ఎస్ఎంఇ గ్రోత్ ఫండ్" ఏర్పాటుకు రూ.10,000 కోట్లు కేటాయింపునకు ఆమోదం

ప్రభావం: ఔత్సాహిక పారిశ్రామికులకు సాధికారత కల్పించడంతోపాటు పోటీ సామర్థ్యం గల కొత్త తరం పరిశ్రమలకు సహాయం అందించడంపై ప్రభుత్వ చిత్తశుద్ధిని ఈ నిర్ణయం పునరుద్ఘాటిస్తుంది. అధిక వృద్ధి అవకాశాలున్న ఎస్ఎంఇల్లో పెట్టుబడిని ప్రోత్సహించడం ద్వారా అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడానికి, నూతన ఆవిష్కరణల ఆధారిత పారిశ్రామికీకరణలో జోరును పెంచడానికి, దేశం అంతటా నాణ్యమైన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తేవడానికి ఈ నిధి సహాయపడుతుంది. 2047 నాటికి "వికసిత్ భారత్" నిర్మాణంలో ఇది కీలకమైన మూలస్తంభంగా నిలుస్తుంది.

- ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు సహా పారిశ్రామిక క్లస్టర్లలో పెట్టుబడుల ద్వారా ప్రాంతీయ పారిశ్రామికాభివృద్ధికి ఉత్తేజం ఏర్పడుతుంది.
- స్థానిక సరఫరా వ్యవస్థలు బలోపేతమై అత్యున్నత నాణ్యత గల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి.

నిర్ణయం: రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో పరిశోధన, ప్రణాళిక, మదింపు, పర్యవేక్షణను పటిష్ఠం చేయడానికి; ప్రభావశీలతను అంచనా వేయడానికి ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ (ఐటిఎల్‌పి) పేరిట ఒక ప్రత్యేక సంస్థ (ఎస్‌పివి) ఏర్పాటుకు ఆమోదం

ప్రభావం: రవాణా సంబంధిత రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విభిన్న మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో అమలు జరిగే పథకాల్లో వైరుధ్యాల కారణంగా ఎదురవుతున్న దీర్ఘకాలిక సవాళ్లను పరిష్కరించడం ఈ సంస్థ లక్ష్యం.

- ఐటిఎల్‌ఏ ద్వారా మరింత సమన్వయం, బహుళ నమూనా సమన్వయం ప్రోత్సహించడం వల్ల దేశంలో రవాణా సంబంధిత మౌలిక వసతుల్లో సమర్థత పెరుగుతుంది. సుస్థిరత, ప్రభావశీలత విస్తరిస్తాయి.
- ఇండియా విజన్ 2047 సాకారం కావడంలో ఐటిఎల్‌ఏ ఏర్పాటు కీలకంగా నిలుస్తుంది.
- బహుళ నమూనా కనెక్టివిటీని బలోపేతం చేసేందుకు, మౌలిక వసతుల సమర్థతను పెంచేందుకు, లాజిస్టిక్ వ్యయాలు తగ్గించేందుకు, ప్రపంచ స్థాయి లాజిస్టిక్ వ్యవస్థలో భారతదేశ పోటీ సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది దోహదకారి అవుతుంది.
- పరిశోధన, ప్రణాళిక, బిగ్ డేటా ఇంటిగ్రేషన్, ప్రాజెక్టుల పర్యవేక్షణ, మదింపు వంటి విభాగాల్లో సంస్థాగత సామర్థ్యాలను ఐటిఎల్‌ఏ పెంచుతుంది.
- సామర్థ్యాల నిర్మాణానికి, అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాలు అమలు పరిచేందుకు ఐటిఎల్‌ఏ సహాయకారి అవుతుంది.

కేబినెట్ నిర్ణయాలను వివరించే పత్రికా సమావేశం వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



నిర్ణయం: జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం 2026-27 నుంచి 2030-31 సంవత్సరాల కాలంలో అంటే రాబోయే ఐదు సంవత్సరాల పాటు కొనసాగించేందుకు ఆమోదం

ప్రభావం: దివ్యాంగుల పింఛను అర్హత పొందేందుకు కనీస వైకల్య పరిమితిని 80 శాతం నుంచి 40 శాతానికి తగ్గించారు. దీనివల్ల మరింత ఎక్కువ మంది ఈ పథకం వల్ల ప్రయోజనం పొందగలుగుతారు.

- దివ్యాంగులు పుట్టినప్పటి నుండే పింఛను పథకం పరిధిలోకి వస్తారు.
- ఈ మార్పుల వల్ల మరింత మంది దివ్యాంగులు సామాజిక భద్రతా ప్రయోజనాలు పొందుతారు. పింఛను పథకం పరిధి విస్తరిస్తుంది.
- ప్రధాన పథకంతో పాటు దాని అనుబంధ పథకాలకు కొత్త పేర్లు పెట్టనున్నారు.
- ఇందుకోసం రూ.53,428 కోట్ల బడ్జెట్‌ను కేటాయించారు.
- 36 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన మొత్తం 3.20 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతారు.
- దివ్యాంగులకు అందించే ప్రయోజనం, ఇతర విభాగాలు అమలుపరుస్తున్న ఇదే కోవలోని ఇతర పథకాలు అందించే ప్రయోజనం కన్నా ఎల్లప్పుడూ 25% అధికంగా ఉండటం తప్పనిసరి.

కేబినెట్ నిర్ణయాలను వివరించే పత్రికా సమావేశం వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

నిర్ణయం: సుమారు 11.40 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు 78 రోజుల ఉత్పాదకత అనుసంధానిత బోనస్ (పిఎల్‌బి) చెల్లింపునకు అనుమతి మంజూరు

ప్రభావం: తాము చేసే పనిపై శ్రద్ధ కలిగి ఉండి, రేయింబవళ్లు కష్టపడి పని చేసే ఉద్యోగులకు ఇది దీపావళి కానుక అవుతుంది. మొత్తం బోనస్‌గా రూ.2,009.61 కోట్లు మంజూరు చేశారు. ప్రతీ సంవత్సరం అర్హులైన రైల్వే ఉద్యోగులకు దుర్గా పూజ/దసరా సెలవుల ముందు పిఎల్‌బి చెల్లిస్తూ ఉంటారు.

నిర్ణయం: ఐడిబిఐ బ్యాంక్ వ్యూహాత్మక పునర్నిర్మాణానికి ఆర్థిక వ్యవహారాల కేంద్ర కమిటీ ఆమోదం

ప్రభావం: బ్యాంక్ ఈక్విటీలో 60.72% వాటాలను వ్యూహాత్మక కొనుగోలుదారుకు విక్రయిస్తారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం చేతిలోని 30.48% వాటాతో పాటు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చేతిలోని 30.24% వాటాలున్నాయి.

- ఈ విక్రయం అనంతరం ఐడిబిఐ బ్యాంక్‌లో కేంద్ర ప్రభుత్వం 15%, ఎల్ఐసి 19% వాటాలు కలిగి ఉంటాయి.







"మేం సాధించి తీరుతాం"

నవ భారత సమష్టి శక్తికి ప్రతీక

గుజరాత్ ముఖ్యమంత్రి హోదా నుంచి భారత ప్రధాన మంత్రి హోదా వరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సాగించిన 25 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లు/విశిష్ట ఘట్టాలున్నాయి. వాటిలో విధాన నిర్ణయాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, జాతీయ ఉద్యమాలు, సంస్కరణలు ఎన్నో ఉన్నాయి. విధాన నిర్ణయాల నుంచి వాటి ఫలాన్ని సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి చేర్చడం వరకు; స్వయం-సమృద్ధి నుంచి టెక్నాలజీ వరకు; జాతీయ భద్రత నుంచి సంస్థాగత సంస్కరణల వరకు అన్నింటిలోనూ పరివర్తనకు ఆయన దార్శనిక దృక్పథం మూల స్తంభంగా నిలిచింది..

గత 25 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా, ఎలాంటి విరామానికి తావు లేకుండా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న నాయకత్వానికి అభినందనలు తెలియచేస్తూ అందుకు కృతజ్ఞతలు తెలిపే తీర్మానాన్ని కేంద్ర మంత్రిమండలి అక్టోబర్ 6వ తేదీన ఆమోదించింది. ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తవుతున్నందుకు చిహ్నంగా అక్టోబర్ 7వ తేదీన నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "మేం ఆ లక్ష్యం సాధించగలం" అనే నినాదం అందిస్తూ నవ భారత సంఘటిత బలానికి ఆ నినాదం చిహ్నమని అన్నారు.

ప్రజల మధ్యనే ఉంటూ, దేశం కోసం కలలు గంటూ దేశ-నిర్మాణ సంకల్పంతో, అంకిత భావంతో సాగిన 25 సంవత్సరాల ప్రయాణం అది. ఈ 25 సంవత్సరాల ప్రజాసేవలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రధాన నిర్ణయాలు తీసుకోవడమే కాదు... సరికొత్త ఆలోచనా దృక్పథానికి పునాదులు వేశారు. తన ఈ 25 సంవత్సరాల ప్రయాణానికి పౌరుల విశ్వాసం అనే సంఘటిత మూలధనం, కార్యకర్తల కఠోర శ్రమలే మూలమని ఆయన ఉటంకించారు. పౌరులందరి సంఘటిత శక్తే తనకు గల అతి పెద్ద బలమని పేర్కొంటూ సరికొత్త శక్తితో వికసిత్ భారత్ సంకల్పం సాకారం చేసే దిశగా పురోగమించాలని ఆయన పిలుపు ఇచ్చారు.

శ్రీ వినాయక ఆలయంలో ప్రార్థనలు

ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 7వ తేదీ ఉదయం శ్రీ వినాయక ఆలయంలో పూజలు చేసి 140 కోట్ల మంది పౌరుల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. మరింత ఉత్సాహంగా దేశానికి సేవ చేసే బలాన్ని తనకు ఇవ్వాలని కోరారు. జనతా జనార్దన్‌గా తాను గౌరవించే ప్రజలు, అంకిత భావం గల కోట్లాది మంది కార్యకర్తల విశ్వాసం, గట్టి కృషి ఫలితంగానే నేడు ఈ ఉన్నత స్థితిలో, సమున్నత బాధ్యతలు నిర్వహించగలుగుతున్నానని ఆయన గుర్తు చేసుకున్నారు.



తనను తాను ఇప్పటికీ విద్యార్థిగానే భావించుకునే పిఎం నరేంద్ర మోదీ

తన విద్యార్థి జీవితం నాటి రోజులను ప్రధాన మంత్రి గుర్తు చేసుకుంటూ.. నేర్చుకోవాలన్న ఉత్సాహం ఎల్లప్పుడూ తన జీవితంలో అంతర్భాగమని, తాను ఇప్పటికీ విద్యార్థిగానే భావించుకుంటూ ఉంటానని అన్నారు. జీవితాన్ని వెనక్కి తిరిగి చూసుకోవడం వల్ల తనలో కృతజ్ఞతా భావం నిండిపోతుందన్నారు. తాను గెలిచేందుకు సహాయపడిన వారే వినయాన్ని నేర్పారని, పడిపోవడానికి కారణమైన వారే తిరిగి ఎలా లేవాలో బోధించారని ఆయన చెప్పారు. ప్రతిపక్షం తనకు ప్రజాస్వామ్యం శక్తి ఏమిటో నేర్పిందంటూ ప్రతీ ఒక్క సంక్షోభం తనకు ఓర్పును నేర్పిందన్నారు.

కలలు భారీగా ఉండాలి, ఉత్సాహం ఉప్పొంగాలి

వనరులు పరిమితమే అయినప్పటికీ కలలు భారీగా ఉండాలని, మనలో ఉత్సాహం ఉప్పొంగాలని గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవితాలు, పేదల అనుభవాలు తనకు నేర్పాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. దేశ సమున్నత సాంస్కృతిక వారసత్వాన్ని ఆయన కొనియాడారు. తన విజయంలో వలంటీర్ల పాత్రను గుర్తు చేసుకుంటూ భారతమాతకు సేవ చేయాలన్న దృఢ సంకల్పం గల కోట్లాది మంది స్వచ్ఛంద సేవకులు, కార్యకర్తల మద్దతు ఈ ప్రయాణం పొడవునా తనకు లభించిన పెద్ద బలమని ఆయన అన్నారు.

"మేం సాధించి తీరుతాం"

నవ భారత ఉమ్మడి శక్తికి చిహ్నంగా "మేం సాధించి తీరుతాం" అనే నినాదాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందించారు. అభివృద్ధి చెందిన భారత్ అనేది మనం గుర్తుంచుకుని తీరాల్సిన లక్ష్యం మాత్రమే కాదని, మన సంకల్పాలకు నూతన శక్తిని అందించే అద్భుత అవకాశమని ఆయన పేర్కొన్నారు. ప్రజా జీవనంలో తన ఈ 25

> **నేను గెలిచేందుకు సహాయపడిన వారే నాకు వినయాన్ని నేర్పారు. నేను పడిపోవడానికి కారణమైన వారే నాకు తిరిగి లేవడం ఎలాగో కూడా బోధించారు. ఎవరైతే నా వెంట దృఢంగా నిలిచారో వారే నమ్మకంలోని శక్తి ఏమిటో చూపించారు. నన్ను వ్యతిరేకించిన వారే ప్రజాస్వామ్యం శక్తి ఏమిటో నాకు బోధించారు.**
>
> *-నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

సంవత్సరాల ప్రయాణాన్ని వ్యక్తిగత పొగడ్తలకు సాధనంగా తాను భావించడంలేదని తేల్చి చెప్పారు. తనకు సంబంధించినంత వరకు హోదాలు పొందడం లేదా రాజకీయ ఆకాంక్షలు నెరవేర్చుకోవడం జీవిత గమ్యం కాదని...ఒక లక్ష్య సాధన కోసం చేసే ప్రయాణమని ఆయన అన్నారు.



ఇరవై అయిదు ఏళ్లు ఎలాంటి విరామం లేకుండా, నిరంతర నాయకత్వం అందించినందుకు ప్రధాన మంత్రిని అభినందిస్తూ ఒక తీర్మానాన్ని కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది

ప్రభుత్వాధినేతగా ఎలాంటి విరామం లేకుండా 25 ఏళ్ల పాటు నిరంతర నాయకత్వం పూర్తి చేసుకుంటున్నందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అభినందిస్తూ అక్టోబర్ 6వ తేదీన కేంద్ర మంత్రిమండలి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఇది లాంఛనప్రాయంగా విడుదల చేసిన ఒక ప్రకటన ఏ మాత్రం కాదు. "దేశమే ప్రథమం", "పౌరులే ప్రథమం" అనే సిద్ధాంతం మార్గదర్శకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అసాధారణ ప్రయాణానికి గుర్తుగా నిర్వహించిన వేడుక ఇది. గుజరాత్‌లో మూడు విడతల అసాధారణ విజయం, లోక్‌సభ ఎన్నికల్లో మూడు వరుస విజయాల పరంపర అందించడం ద్వారా ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పట్ల ప్రకటించిన అపార విశ్వాసానికి దర్పణం.

ఆ తీర్మానంలోని పది ప్రధాన లక్షణాలు గుజరాత్‌లో నాయకత్వం నుంచి భారతదేశ నాయకత్వం వరకు రెండింటినీ అనుసంధానం చేసే మాలలోని ఏక సూత్రంగా నిలుస్తాయి. ఆ తీర్మానంలోని ప్రధానాంశాలు చదవండి...

1. గుజరాత్ నుంచి భారతదేశం వరకు: విస్తరించిన అభివృద్ధి దార్శనికత

గుజరాత్‌లో తాను విజయవంతంగా అమలుపరిచిన కార్యక్రమాలను పిఎం నరేంద్ర మోదీ ఏ విధంగా జాతీయ స్థాయికి నడిపించారో మంత్రివర్గ తీర్మానం వివరించింది. ప్రజల సమస్యలను స్వయంగా విని పరిష్కరించేందుకు ఆయన ప్రారంభించిన 'స్వాగత్' కార్యక్రమానికి 2010లో ఐక్యరాజ్యసమితి ప్రజా సేవా పురస్కారం లభించింది. ఆ తర్వాత నిలిచిపోయిన ప్రాజెక్టులను సమీక్షించడం, ఎదురవుతున్న అడ్డంకులను పరిష్కరించడం, పనులను వేగంగా పూర్తి చేయడానికి ప్రభుత్వాలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన 'ప్రగతి' కార్యక్రమానికి స్ఫూర్తిగా నిలిచింది. జ్యోతిగ్రామ్ పథకంలో భాగంగా వ్యవసాయానికి ప్రత్యేక విద్యుత్ ఫీడర్లను ఏర్పాటు చేసిన గుజరాత్ విధానం కూడా జాతీయ స్థాయిలో అనుసరించదగిన విధానంగా మారింది. గుజరాత్‌లో అమలు చేసిన అనుభవాలను దేశవ్యాప్తంగా విస్తరించారు.

2. పేదల పట్ల కరుణ.. ఆత్మగౌరవంతో కూడిన జీవనం

చిన్నతనంలో తన తల్లి ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులు, దేశవ్యాప్తంగా పర్యటన సమయంలో పేదరికాన్ని స్వయంగా చూడటం వల్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి పేదల పట్ల ఆవేదన, స్పందన పెరిగింది. ఈ వ్యక్తిగత అనుభవాలే ఇళ్లు, తాగునీరు, బ్యాంకింగ్, వైద్య సేవలను అందించే సంక్షేమ పథకాలుగా మారాయని ఈ తీర్మానం పేర్కొంది. దాదాపు 60 కోట్ల జన్‌ధన్ ఖాతాలు, 4 కోట్లకు పైగా ఇళ్ల నిర్మాణం, 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడటం వంటి అంశాలు.. వ్యక్తిగతంగా పేదల పరిస్థితిని అర్థం చేసుకోవడం, ప్రభుత్వ స్థాయిలో చర్యలుగా మారిన తీరును చూపిస్తున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా కుటుంబాలకు మరింత గౌరవప్రదమైన జీవితం అందుతోంది.

ప్రజల శక్తి చోదకంగా అభివృద్ధిలో నూతన శిఖరాలకు గుజరాత్

గుజరాత్ ముఖ్యమంత్రిగా తన అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఆ సమయానికి తనకు విస్తృత పాలనా అనుభవం ఏమీ లేదని, కాని ప్రజల విశ్వాసంపై మాత్రమే నమ్మకం ఉంచుకున్నానని చెప్పారు. ప్రజా క్షేమమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవడం, విధానాలు రూపొందించడం, వాటిని అమలు పరచడం తన కార్యశైలిగా అలవరచుకున్నానని తెలిపారు. "ప్రజల శక్తి" పునాదిగా గుజరాత్ అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరిందన్నారు. 2014వ సంవత్సరంలో "ప్రధాన సేవక్"గా దేశానికి సేవ చేసే అవకాశం తనకు లభించిందని పిఎం నొక్కి చెప్పారు. ఆ సమయంలో దేశం అనేక ఆర్థిక సవాళ్లను

3. సమాజంలో అన్ని వర్గాలకూ సాధికారత

ప్రజలు తమ భవిష్యత్తును తామే తీర్చిదిద్దుకునేలా సహాయం చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పం ఈ తీర్మానం ప్రధానంగా కనిపిస్తుంది. దాదాపు 3.5 కోట్ల మంది మహిళలు 'లఖ్‌పతి దీదీలుగా మారగా.. 'నారీ శక్తి వందన్ అధినియమ్' ద్వారా మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్‌ను కల్పించారు. అంకుర సంస్థలు, నైపుణ్యాభివృద్ధి, విద్య రంగంలో చేపట్టిన సంస్కరణలు యువతకు అవకాశాలను విస్తరించాయి. పీఎం కిసాన్ పథకం ద్వారా రైతుల ఖాతాల్లోకి రూ. 4 లక్షల కోట్ల కంటే ఎక్కువ నగదు బదిలీ జరిగింది. అలాగే పీఎం-జన్‌మన్ పథకం ద్వారా అత్యంత వెనుకబడిన గిరిజన తెగలకు ప్రత్యేకంగా సహాయం అందిస్తున్నారు. ఈ విధంగా గతంలో నిర్లక్ష్యానికి గురై, అభివృద్ధికి దూరంగా ఉన్న వర్గాలకు కూడా సంక్షేమాన్ని చేరవేశారు.

4. సంస్కరణల పట్ల అచంచలమైన నిబద్ధత

రాజకీయ ఇబ్బందులు ఉన్నప్పటికీ సంస్కరణలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చూపిన ధైర్యాన్ని ఈ తీర్మానం ప్రత్యేకంగా ప్రస్తావిస్తోంది. జీఎస్‌టీ తెచ్చిన మార్పులు, సంక్షేమ పథకాల పంపిణీలో చేపట్టిన సంస్కరణలు, బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తీసుకురావడం వంటి నిర్ణయాలు దీర్ఘకాలికంగా ఉన్న సవాళ్లను పరిష్కరించడంలో ఆయనకున్న పట్టుదలను స్పష్టం చేస్తున్నాయి. పారిశుధ్యం, డిజిటల్ చెల్లింపులు, స్థానిక ఉత్పత్తుల వాడకంపై ఆయన చేసిన విజ్ఞప్తులు పౌరులను మార్పు వైపు ఆకర్షించాయి. దృఢ సంకల్పం, ప్రజా భాగస్వామ్యం. జాతీయ లక్ష్యాలతో కూడిన ఆయన నాయకత్వంలో సంస్కరణలు అనేది ఒక నిరంతరం నిబద్ధత కలిగిన ప్రక్రియగా మారాయి.

5. ఆత్మనిర్భర భారత్ దిశగా బలమైన పునాది

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వ మూలధన వ్యయం రూ. 2 లక్షల కోట్ల నుంచి రూ.12 లక్షల కోట్లకు పైగా పెరిగింది. అలాగే జాతీయ రహదారుల విస్తరణ, రైల్వే విద్యుదీకరణ కూడా వేగవంతమయ్యాయి. ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి రూ. 2 లక్షల కోట్ల నుంచి రూ. 13 లక్షల కోట్లకు పైగా పెరిగింది. రక్షణ రంగ ఉత్పత్తులు, సెమీకండక్టర్ తయారీ రంగాల్లో సాధించిన పురోగతి వంటివి దేశీయ అవసరాలను భారత్ స్వయంగా తీర్చుకోగల సామర్థ్యాన్ని బలోపేతం చేయాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని ప్రతిబింబిస్తాయి.

6. సాంకేతికతతో ప్రజలకు సేవలు, జాతీయ లక్ష్యాల విస్తరణ

రోజువారీ సేవల నుంచి అత్యాధునిక శాస్త్ర, సాంకేతిక రంగాల వరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సాంకేతికపై ఉన్న విశ్వాసం స్పష్టంగా కనిపిస్తుంది. జన్‌ధన్, ఆధార్, మొబైల్ అనుసంధానం సంక్షేమ పథకాల పంపిణీని మెరుగుపరిచాయి. డిజిటల్ చెల్లింపుల రంగంలో యూపీఐ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. భారత్ సొంతంగా కోవిడ్ వ్యాక్సిన్లను తయారు చేయడం, చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3ని విజయవంతంగా దింపడం వంటివి శాస్త్రీయంగా సామర్థ్యం కలిగిన, ఆత్మనిర్భర్ భారత్ దృక్పథానికి నిదర్శనాలు. అంతరిక్ష రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యం, కృత్రిమ మేధ, క్వాంటమ్ సాంకేతికత, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సాధిస్తున్న పురోగతి సైతం ఇదే దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయి. సాంకేతికత ప్రజల జీవితాలను మెరుగుపరుస్తూనే జాతీయ అవకాశాలను విస్తరింపజేస్తుంది.

7. సంక్షోభ సమయాల్లోనూ స్థిరమైన నాయకత్వం

ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లు, అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న సమయాల్లోనూ భారత్ ను సరైన దిశలో ముందుకు నడిపించడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చూపిన నాయకత్వ సామర్థ్యాన్ని తీర్మానం ప్రస్తావించింది. కోవిడ్ సమయంలో దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావంతోపాటు స్వదేశీ టీకాల తయారీకి ప్రోత్సాహం అందించారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కూడా వేగంగా చేపట్టారు. పశ్చిమాసియా సంక్షోభం సమయంలో సకాలంలో తీసుకున్న నిర్ణయాలు, ఇంధన భద్రతా చర్యలు భారత్ పై ఎటువంటి తీవ్ర ప్రభావం పడకుండా కాపాడాయి. తక్షణ చర్యలతోపాటు, సంవత్సరాలుగా నిర్మించుకున్న వ్యూహాత్మక సామర్థ్యాలను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా కష్టకాలంలో దేశానికి తిరుగులేని స్థిరత్వాన్ని , ఆత్మవిశ్వాసాన్ని అందించింది.

8. శాంతి, భద్రతను పెంపొందించేలా నిర్ణయాత్మక నాయకత్వం

2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ వైమానిక దాడులు, 2025 ఆపరేషన్ సిందూర్ ... దేశ భద్రత విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అనుసరిస్తున్న స్పష్టమైన వైఖరిని తెలియజేస్తాయని తీర్మానం పేర్కొంది. ఆర్టికల్ 370 రద్దు, వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమలు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) పదవి ఏర్పాటు వంటి నిర్ణయాలను కూడా తీర్మానం ప్రస్తావించింది. మావోయిస్టు ఉగ్రవాదంపై కఠిన చర్యలు, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి కోసం చేపట్టిన ప్రయత్నాలు కూడా జాతీయ సంకల్పంతో పాటు అభివృద్ధి, స్థిరత్వం, ప్రజల విశ్వాసానికి ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొంది.

9. ప్రపంచ వేదికపై బలపడుతోన్న భారత్ స్వరం

ప్రపంచ వేదికపై భారత్ ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో దేశాల మధ్య విభేదాలను అధిగమించి సహకారాన్ని పెంపొందించడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని తీర్మానం ప్రస్తావించింది. జీ-20, బ్రిక్స్ వేదికలపై ఏకాభిప్రాయం, అభివృద్ధి చెందుతున్న దేశాల తరఫున భారత్ తరచుగా తన వాదనను వినిపించడం, ఆఫ్రికన్ యూనియన్ ను జీ-20లో చేర్చడం వంటి చర్యలు ప్రధాని దౌత్య నాయకత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. వేక్సిన్ మైత్రీ కార్యక్రమం ద్వారా భారత్ తన సామర్థ్యాలను ఇతర దేశాలకు కూడా ఉపయోగపడేలా చేసింది. 36 దేశాల నుంచి అందిన గౌరవాలు ప్రధాని మోదీకి లభిస్తున్న అంతర్జాతీయ గౌరవాన్ని, ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ కు పెరుగుతున్న ప్రభావం, సహకారానికి లభిస్తున్న గుర్తింపును తెలియజేస్తున్నాయి.

ఎదుర్కొంటున్నదని, ద్రవ్యోల్బణం చుక్కలనంటి దేశమంతటా నిరాశా నిస్పృహలు ఆవరించాయని ఆయన చెప్పారు. తాను మరోసారి ప్రజాబలానికి పిలుపు ఇస్తూ "మేం ఆ లక్ష్యం సాధించగలం" అనే విశ్వాసాన్ని ప్రజల్లో నింపినట్లు ప్రధాన మంత్రి తెలిపారు.

సంస్కరణల వేగం పైనే ప్రధాన దృష్టి

గత కొద్ది సంవత్సరాల కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ, తయారీ, ఎగుమతులు, మొబైల్ ఉత్పత్తి, సోలార్ ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో పరివర్తన చోటు చేసుకుంటున్నదని పిఎం నరేంద్ర మోదీ చెప్పారు.



ప్రభుత్వాధినేత హోదాలో ఎలాంటి విరామం లేకుండా 25 సంవత్సరాల పాటు నిరంతర నాయకత్వం పూర్తి చేసుకుంటున్నందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అభినందిస్తూ అక్టోబర్ 6వ తేదీన కేంద్ర మంత్రిమండలి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఇది లాంఛనప్రాయంగా విడుదల చేసిన ఒక ప్రకటన ఏ మాత్రం కాదు. "దేశమే ప్రథమం", "పౌరులే ప్రథమం" అనే సిద్ధాంతం మార్గదర్శకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అసాధారణ ప్రయాణానికి గుర్తుగా నిర్వహించిన వేడుక ఇది. గుజరాత్‌లో మూడు విడతల అసాధారణ విజయం, లోక్‌సభ ఎన్నికల్లో మూడు వరుస విజయాల పరంపర అందించడం ద్వారా ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై ప్రకటించిన అపార విశ్వాసానికి దర్పణం. మంత్రిమండలి తీర్మానంలోని పది ప్రధాన లక్షణాలు.. గుజరాత్‌లో నాయకత్వం నుంచి భారతదేశ నాయకత్వం వరకు.. రెండింటినీ అనుసంధానం చేసే మాలలోని ఏక సూత్రంగా నిలుస్తాయి..

మంత్రిమండలి ఆమోదించిన తీర్మానం చదివేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

గతంలో సంక్షోభ సమయాల్లో చర్చలు ఏవైనా భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రమాదాల పైనే కేంద్రీకృతం అయ్యేవని, కాని నేడు చర్చలేవైనా భారత ఆర్థిక వ్యవస్థ స్థితి స్థాపకత పైనే సాగుతున్నాయని ఆయన అన్నారు. వ్యవసాయ రంగం గురించి ప్రస్తావిస్తూ 2015 నుంచి 2025 వరకు సాగిన దశాబ్ది కాలంలో ఈ రంగంలో అద్భుత పురోగతి చోటు చేసుకున్నదని ప్రధాన మంత్రి చెప్పారు.

"సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్": సుపరిపాలనకు పునాది

"సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్" మంత్రం సుపరిపాలనకు పునాదిగా నిలిచిందని ప్రధాన మంత్రి చెప్పారు. సుపరిపాలనను "సంతృప్త స్థాయి" అనే సూత్రంతో అనుసంధానం చేస్తూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హత గల ప్రతీ లబ్ధిదారునికి చేర్చడం, అర్హులైన వారెవరూ నిరాకరణకు గురి కాకుండా, ఏ ఒక్కరూ ఇతరుల హక్కులు హరించకుండా చూడటం ప్రధానమని ఆయన వివరించారు.

యువ భారతం అతి పెద్ద బలం

పర్యాటకం, విద్య, వినోదం, ఆరోగ్యం, వెల్‌నెస్, క్రీడలు, నవ కల్పనలు.. వంటి రంగాల్లో భారత్ ను ప్రపంచ శక్తిగా మార్చాలన్న దార్శనికతతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. భారతదేశానికి గల అతి పెద్ద బలం యువ జనాభా అని దేశంలోని యువ జనాభాకు చరిత్ర అతి పెద్ద అవకాశం అందించిందని ఆయన అన్నారు. యువ జనాభా పూర్తి సామర్థ్యాలను వినియోగంలోకి తేవడం

25 సంవత్సరాల సుపరిపాలన

రాష్ట్రపతి, ప్రపంచ నాయకులు, సహచరుల ప్రశంసలు

ప్రభుత్వాధినేతగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చారిత్రకంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచ నాయకులు 2026 అక్టోబర్ 7వ తేదీన ప్రపంచ నాయకులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు అందచేశారు. ఆయన ప్రప్రథమంగా 2001 సంవత్సరంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2014 సంవత్సరంలో ఆయన భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పరివర్తిత నాయకత్వాన్ని, సత్పరిపాలన పట్ల అంకిత భావాన్ని, సమ్మిళిత వైఖరిని, ప్రపంచ శాంతికి కట్టుబాటును, సుస్థిర అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రపంచ నాయకులు కొనియాడారు.

ప్రజా సంక్షేమం పట్ల ఆయనకు గల చెక్కు చెదరని కట్టుబాటును, భారత్ ను ప్రగతి పథంలో ముందుకు నడిపించాలన్న దృఢమైన సంకల్పాన్ని ఈ ఘన విజయం ప్రతిబింబిస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన సందేశంలో పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటుగా పూర్వ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ సహా దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు కూడా అభినందనలు అందచేశారు. ప్రధాన మంత్రి మోదీకి అభినందన సందేశాలు అందించిన ప్రపంచ నాయకుల్లో భూటాన్ ప్రధాని త్సెరింగ్ టోబ్గే, నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినూబూ, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఉన్నారు. వీరు కాకుండా నేపాల్, బెల్జియమ్, జపాన్, కామన్వెల్త్ ఆఫ్ డొమినికా ప్రధానులు; బోట్స్‌వానా రిపబ్లిక్ అధ్యక్షుడు కూడా అభినందించిన వారిలో ఉన్నారు.

ఎల్.కె.అద్వానీని కలసి ఆశీస్సులు తీసుకున్న ప్రధాన మంత్రి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పూర్వ ఉప ప్రధాని ఎల్.కె. అద్వానీ నివాసంలో ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. దేశ పురోగతి కోసం దశాబ్దాలపాటు అద్వానీ చేసిన ప్రజాసేవ, జాతీయ జీవితంలో ఆయన అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ భారతదేశ ప్రగతి పయనంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది అన్నారు.



ద్వారా పూర్వపు తరాలు ఎదుర్కొన్న కష్టాలు భవిష్యత్ తరాలు ఎదుర్కొనకుండా భరోసా ఇవ్వవచ్చునని ఆయన అన్నారు.

నాలోని ప్రతీ అణువు, నా జీవితంలో ప్రతీ క్షణం భారత భూమికే అంకితం

దేశమే ప్రథమం, దేశ సుసంపన్నతే తన ప్రాధాన్యం, దేశ ప్రజల సేవే తన ప్రధాన లక్ష్యం అని; ఆ లక్ష్యంతోనే ముందుకు సాగుతానని ప్రధాన మంత్రి ప్రకటించారు. కార్యాచరణే తన ధర్మమని, విధులను సంపూర్ణ కట్టుబాటుతో నెరవేర్చడమే తన కట్టుబాటు అని ఆయన ధ్రువీకరించారు. స్వార్థం నుంచి సంఘటితత్వానికి; "నేను" నుంచి "మనం" అనే భావనకు తన శరీరంలోని ప్రతీ అణువు, తనకు అందుబాటులో ఉన్న ప్రతీ క్షణం అంకితమని ఆయన ఉద్ఘాటించారు. భరత భూమికే తన జీవితం అంకితమన్నారు. భారతదేశం అభివృద్ధి చెందే వరకు తాను అలసిపోయేది గాని, విశ్రమించేది గాని, తాను నడుస్తున్న బాట నుంచి వైదొలగేది గాని లేదని ఆయన ప్రతిజ్ఞ చేశారు.

‘స్థానికం కోసం నినాదం’ భారతీయులందరినీ ఏకం చేసిన పిలుపు











ఈ ఏడాది వెలుగుజిలుగుల దీపావళికి ఓ ప్రత్యేకత ఉంది... స్వావలంబన దీపకాంతులు ఉజ్వలమై ప్రకాశించడమే ఇందుకు కారణం. ‘మన్ కీ బాత్’ (‘మనసులో మాట’) కార్యక్రమం వేదిక నుంచి ప్రతిధ్వనించిన ‘స్థానికం కోసం నినాదం’ నేడు చిరుబీజం మహా వటవృక్షమైనట్లు విస్తృతమై ఊడలు దించింది. ఎలాంటి ఆర్భాటం, ఆడంబరం లేకుండా మొదలైన ఈ ప్రస్థానం ఇప్పుడు సెమీకండక్టర్ చిప్స్, అణుశక్తి రంగాలలో స్వదేశీ విజయాన్ని నమోదు చేసింది. ఖాదీ, రక్షణ రంగ ఎగుమతులు, బొమ్మల పరిశ్రమ, వ్యవసాయం ఇత్యాది రంగాలన్నిటా ఎగుమతులలో ‘భారతీయత’ స్ఫూర్తి ప్రపంచవ్యాప్తమైంది. స్వదేశీ అంటే- మార్కెట్ సంబంధిత భావన కాదని, జాతీయ భద్రతకు అదొక రక్షణ కవచమని ‘ఆపరేషన్ సిందూర్’ కూడా రుజువు చేసింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత దీపావళి ఎంతో విశిష్టమైనది... ఎందుకంటే- ఈ కీలక ఘట్టంలో దేశం తన చేతివృత్తుల వారి నైపుణ్యాలను గౌరవిస్తూ, 2047 నాటికి వికసిత్ భారత్ సాకారానికి పునాది వేస్తోంది. దీపావళి, ఛఠ్ వంటి పర్వదినాలలో ప్రతి ప్రమిద, ప్రతి కానుక, ప్రతి కొనుగోలు... పండుగ వేడుకలకు మాత్రమే పరిమితం కాదనే వాస్తవాన్ని మనం గుర్తించాలి. మన 140 కోట్ల మంది భారతీయుల సమష్టి సంకల్పాన్ని ఇవన్నీ ప్రతిబింబిస్తాయి. మరో మాటలో- స్వదేశీ, స్వయంసమృద్ధ, సుసంపన్న భారత్ దిశగా సాగే దృఢ సంకల్పమిది...














ముఖపత్ర కథనం

స్థానికం కోసం నినాదం

భారత్ అంటేనే పండుగలకు నెలవైన నేల. ఈ గడ్డ మీద ప్రతి మతానికి, వర్గానికి సంబంధించిన పండుగలు ఆనందోత్సాహాలతో పాటు ఓ దృఢ సంకల్పానికి బీజం వేస్తాయి. ఆ సంకల్పం ఎలాంటిదైనా దానికంటూ ఒక ప్రత్యేకత, లోతైన అర్థం ప్రతిధ్వనిస్తాయి. ఈ కోణంలో 'దీపావళి'.. చీకటిపై వెలుగు విజయానికి ప్రతీక. 'ఈద్'.. సోదరభావానికి, ఐక్యతకు ప్రతిబింబం. 'క్రిస్మస్'.. ప్రేమ, కరుణల ప్రతిరూపం. 'గురుపురబ్'.. సేవ, త్యాగాల మార్గదర్శిని. 'బుద్ధ పూర్ణిమ'.. దయ, అహింసల విలువను నేర్పుతుంది. 'రక్షాబంధన్'.. తోబుట్టువులను మధ్య ఉన్న అనురాగాన్ని అనుసంధానించే సూత్రం. 'మకర సంక్రాంతి'.. దానగుణం, సామాజిక సామరస్య సందేశమిస్తుంది. 'ఛఠ్' పండుగ.. సూర్యుడికి, జలానికి కృతజ్ఞతార్పణను బోధిస్తుంది. అంతేకాకుండా క్రమశిక్షణ, కఠోర ఏకాగ్రతకూ ఇది ప్రతీక. 'నిర్జల' ఉపవాసం, ఉదయాస్తమయాల్లో సూర్యునికి 'అర్ఘ్య' సమర్పణ వంటి ఆచారవ్యవహారాలు ప్రకృతిపై గౌరవం ప్రదర్శించే సంప్రదాయాన్ని సజీవంగా ఉంచుతున్నాయి. "నవరాత్రి, ఓణం, పొంగల్, బైసాఖీ, బిహు" వంటి పండుగలకు ప్రత్యేక సంప్రదాయాలు, కథలు ఉన్నప్పటికీ, వాటన్నిటినీ పెనవేసే భావన ఒక్కటే... అదే – పండుగలను సమష్టిగా నిర్వహించుకునే స్ఫూర్తి. ఈ ఐక్యతా స్ఫూర్తి ఇటీవల ఓ కొత్త సంకల్పానికి పునాది వేసింది. అన్ని వర్గాల, మతాల, ప్రాంతాల పండుగలకూ ఇదొక తారకమంత్రంగా మారింది. 'స్థానికం కోసం నినాదం'గా స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యమిచ్చే సంకల్పానికి బీజావాపనం చేసింది.

ఈ స్ఫూర్తికి ఛఠ్ మహోత్సవం అత్యంత సహజ, ఉత్తేజపూరిత ప్రతిరూపంగా నిలుస్తుంది. ఈ పండుగ వేడుకలలో వాడే సుప్ (చేట), దౌరా (పెద్ద వెదురు బుట్ట) లను వెదురుతో తయారుచేస్తారు. బీహార్, పూర్వాంచల్ అంతటా వేలాది హస్తకళాకారులకు జీవనోపాధినిస్తున్నది ఇదే. పూజా ద్రవ్యాల కోసం వాడే బుట్టలైనా, మట్టి దీపాలైనా, పొయ్యిలైనా– గ్రామ కుమ్మరుల కళాత్మకత ఇంటింటినీ అలరిస్తుంది. ప్రసాదంగా సమర్పించే 'ఠేకువా'ను స్థానిక గోధుమలు, బెల్లంతో తయారుచేస్తారు, నైవేద్యపు పళ్లెంలో ఉంచే చెరకు, కొబ్బరి, చిలగడదుంప, అరటి పండ్లు, పోకచెక్కలు నేరుగా స్థానిక రైతుల పొలాల నుంచి వస్తాయి. పసుపు మొక్క, దీపపు ప్రమిదలు సహా ఇతర పాత్రల నుంచి నదీ తీరంలో పరిచే చాపలదాకా 'ఛఠ్' పండుగతో ముడిపడిన ప్రతి వస్తువూ దేశీయమే. కళాకారులు, నేత కార్మికులు, రైతుల కఠోర శ్రమ గాథను వీటిలో ప్రతి ఒక్కటీ వినిపిస్తుంది. ఈ కారణం వల్లనే ఎలాంటి అధికారిక పిలుపుతో నిమిత్తం లేకుండా ఈ పండుగ అనాదిగా 'స్థానికం కోసం నినాదం' స్ఫూర్తిని సహజంగానే తనలో ఇముడ్చుకుంది. ప్రాంతీయ మూలాలను అధిగమించి అంతర్జాతీయ స్థాయికి చేరింది. అందుకే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన కార్యక్రమాలలో దీని ప్రాధాన్యాన్ని తరచూ ప్రముఖంగా ప్రస్తావిస్తూంటారు.

భారతీయత ఉట్టిపడే ఈ పండుగల వేళ వస్తువుల కొనుగోలు,



ముఖపత్ర కథనం

స్థానికం కోసం నినాదం

ఈ ఏడాది నవరాత్రి వేడుకల నుంచి దీపావళి పండుగ దాకా దేశంలో వ్యాపార లావాదేవీలు ₹7 లక్షల కోట్లు దాటుతాయని అఖిలభారత వ్యాపారుల సమాఖ్య (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్-సీఏఐటీ) అంచనా వేసింది. ఇదంతా 'స్థానికం కోసం నినాదం', 'మేడ్ ఇన్ ఇండియా', 'స్వయంసమృద్ధ భారత్' దృక్పథాల ఫలితమేనని సీఏఐటీ స్పష్టం చేస్తోంది.

బంధుమిత్రుల మధ్య బహుమతుల ఆదానప్రదానం సహజం. ఇలాంటి సందర్భాల్లో సదరు వస్తువు లేదా బహుమతి భారతీయ కళాకారుల చేతిలో రూపొందినదైతే ఆ పండుగ విశ్వాసంతో ముడిపడినదిగానే కాకుండా, దేశ ప్రగతిలో ప్రతి పౌరుడి ప్రత్యక్ష భాగస్వామ్యంగా మారుతుంది. భిన్నత్వంలో ఏకత్వమనే ఈ స్ఫూర్తే స్వయంసమృద్ధ భారత్ సాకారం దిశగా 140 కోట్ల మంది భారతీయులను సమష్టి సంకల్పంతో ఏకం చేస్తోంది.

ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా దీపావళి, ఛఠ్ పండుగలు దేశ ప్రజలకు ఒక ప్రత్యేక అవకాశం కల్పించాయి. స్థానికం కోసం నినాదానికి కట్టుబడి స్వదేశీ ఉత్పత్తులను ప్రపంచ యవనికపైకి తీసుకెళ్లడం తమ కర్తవ్యంగా వారు పరిగణిస్తారు. అలాగే, 2047 నాటికి దేశాన్ని వికసిత భారత్‌గా రూపుదిద్దాలని సమష్టి సంకల్పం పూనారు. ఈ నేపథ్యంలో పండుగలు సంప్రదాయాలకు మాత్రమే పరిమితం కాకుండా మన స్వయంసమృద్ధిని చాటే వేడుకలుగా మారాయి. ఒక ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందిన ఈ కార్యక్రమం 2014లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి 'మన్ కీ బాత్' రేడియో ప్రసంగంతో శ్రీకారం చుట్టుకుంది. ఆనాడు ఖాదీని ప్రోత్సహించాల్సిందిగా ఆయనిచ్చిన పిలుపు ప్రజల హృదయాలపై చెరగని ముద్ర వేసింది. ఆ తర్వాత 2020 జూన్-ఆగస్టు నెలల మధ్య యావత్ ప్రపంచం కోవిడ్-19 మహమ్మారితో పోరాడాల్సి వచ్చింది. ఆ తరుణంలో స్థానిక ఉత్పత్తులకు ఆదరణ అవశ్యమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక కళాకారులు, నేత కార్మికులు, హస్తకళా నిపుణుల ప్రతిభను గుర్తించాలని కోరారు. ఈ పిలుపు ఒక నినాదానికి పరిమితం కాలేదు... సంక్షోభాన్ని అవకాశంగా మలచుకోవాలనే గొప్ప దృక్పథానికి ప్రతీకగా మారింది. అనంతర కాలంలో భారత ఆర్థిక దృక్కోణాన్ని ఇది పూర్తిగా రూపాంతరీకరించింది. ప్రధానమంత్రి పిలుపుతో 'స్థానికం కోసం నినాదం' అనేది ప్రభుత్వ పథకం స్థాయిని అధిగమించి 140 కోట్ల మంది భారతీయుల సామూహిక చైతన్యంలో అంతర్భాగమైంది. ప్రతి గ్రామంలోని



"భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర దేశాలపై ఆధారపడకూడదన్నదే మా దృఢ సంకల్పం. ఇది నెరవేరాలంటే మనం స్వయంసమృద్ధి సాధించాలి. ప్రపంచంలో తక్కువ ధరతోపాటు వేగంగా లభించే వస్తువులు చాలా ఉండవచ్చు. కానీ వాటిపై ఆధారపడటం అలవాటైతే మన స్వీయ సామర్థ్యాలు ఇనుమడించవు... వాటి బలమెంతో పరీక్షించే అవకాశమూ ఉండదు. కాబట్టి, మనం స్వీయ సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటూ మన ప్రయోజనాలను మనమే కాపాడుకోవాలి. ఈ దిశగా 'స్వయంసమృద్ధ భారత్' దృఢ సంకల్పంతో మనం ముందడుగు వేస్తున్నాం. 'మేక్ ఇన్ ఇండియా', 'స్వదేశీ', 'స్థానికం కోసం నినాదం' వంటి కార్యక్రమాలతో భారతీయులంతా మమేకమవుతున్నారు.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

దుకాణాల్లో, ప్రతి ఇంట్లోని పిల్లల ఆలోచనల్లో ప్రతి మార్కెట్లోని లావాదేవీలన్నిటా ఈ భావన ప్రతిఫలిస్తోంది.

ఒక మంత్రం ప్రజా ఉద్యమంగా మారిన తీరు

'స్థానికం కోసం నినాదం' భావన మట్టి ప్రమిదలు లేదా పూజా సామగ్రి కొనడానికే మాత్రమే పరిమితం కాదని ప్రధాన మంత్రి మోదీ పదేపదే స్పష్టం చేశారు. అంటే- మన ఇళ్ల కోసం లేదా జీవితావసరాల కోసం



వస్తువులు కొన్నప్పుడల్లా, అవి దేశీయంగా తయారైనవిగా ఉండాలని నిశ్చయించుకోవాలి.

ఒక సంస్థ ఏ దేశానికి చెందినదైనా లేదా దాని బ్రాండ్ పేరు ఏ భాషలో ఉన్నా సరదు ఉత్పత్తి మాత్రం భారతీయ కళాకారుల శ్రమతో దేశీయంగా తయారైనదిగా ఉండాలి. ప్రధానమంత్రి దేశ ప్రజలకు ఉద్బోధిస్తున్న 'స్వదేశీ'కి సుస్పష్ట నిర్వచనమిదే. ఈ భావన ఓ ప్రభుత్వ కార్యక్రమ స్థాయికి మాత్రమే పరిమితం కాలేదు. మీడియా, సృజనాత్మక రంగాలు, సామాజిక మాధ్యమాలలో ప్రభావం చూపగల వ్యక్తులు, సినీ పరిశ్రమ ప్రముఖులు కూడా దీనికి మద్దతు పలికారు. 'స్థానికం కోసం నినాదం' స్ఫూర్తిని అందిపుచ్చుకోవడమే కాకుండా ఆ దిశగా లక్షలాది అభిమానులను ప్రోత్సహించాలని ప్రధాన మంత్రి తరచూ వారికి సూచిస్తున్నారు.

స్వావలంబనను చాటుతున్న గణాంకాలు

ఒక పథకం విజయానికి అత్యంత విశ్వసనీయ సాక్ష్యమిచ్చేది గణాంకాలే. ఈ క్రమంలో 'స్థానికం కోసం నినాదం' సంబంధిత గణాంకాలు ఎంతో ప్రోత్సాహకరం. గత పుష్కర కాలంలో రక్షణ రంగ ఉత్పత్తి దాదాపు 4 రెట్లు పెరిగింది. అలాగే, ఖాదీ–గ్రామీణ పరిశ్రమల రంగంలో సుమారు 6 రెట్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ దాదాపు 7 రెట్లు, ఆధునిక రైల్వే కోచ్‌ల ఉత్పత్తి 21 రెట్లు, మొబైల్ ఫోన్ల ఉత్పత్తి ఏకంగా 35 రెట్లు వంతున పెరిగాయి. మరోవైపు డిజిటల్ సాంకేతికత–ఆవిష్కరణల రంగంలో ప్రపంచంపై భారత్ తనదైన ముద్ర వేసింది. ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య దాదాపు 4 రెట్లు పెరిగితే, పేటెంట్ల మంజూరు 4 రెట్లు, డిజిటల్ లావాదేవీలు 100 రెట్లు వృద్ధి చెందాయి. మరోవైపు సామాన్యులకు కనీస సదుపాయాల మెరుగుదలపై

"స్థానికం కోసం నినాదం' అంటే మట్టి ప్రమిదల కొనుగోలు ఒక్కటే కాదు...మీ ప్రాంతంలో తయారైన స్థానిక ఉత్పత్తుల వినియోగాన్ని మీరు వీలైనంత ఎక్కువగా ప్రోత్సహించడం. మన సొంత గడ్డమీది వనరులతో దేశీయ కళాకారుల నైపుణ్యం, శ్రమతో తయారైన ప్రతి వస్తువూ మనకు గర్వకారణమే. ఈ ప్రతిష్టను మనం నిరంతరం నిలబెట్టుకుంటూ ముందుకు సాగాలి"

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

కేంద్ర ప్రభుత్వం ఇదే అంకితభావంతో కృషి చేసింది. కొళాయిల ద్వారా ఇంటింటికీ నీటి సరఫరా కనెక్షన్ల వేగం సగటున 15 రెట్లు పెరిగితే, గ్యాస్ కనెక్షన్లు గతంతో పోలిస్తే సగటున 6 రెట్లు వేగం పుంజుకున్నాయి.

పేదల కోసం మరుగుదొడ్ల నిర్మాణ వేగం గతంతో పోలిస్తే 4 రెట్లు పెరిగింది. అలాగే, పక్కా ఇళ్ల మంజూరు వేగం కూడా 3 రెట్లు పెరిగింది. పరిపాలన వ్యవస్థలోనూ గణనీయ మార్పులు రాగా, కాలం చెల్లిన వేలకొద్దీ నిబంధనలు, వందలాది చట్టాలు రద్దయ్యాయి. గత శతాబ్దపు చట్టాలతో నేటి 21వ శతాబ్దపు ప్రస్థానం అసాధ్యం కాబట్టే ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు చేపట్టింది. ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మెట్రో నెట్‌వర్క్ లను విస్తరించి, ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసింది. ఈ పనుల వేగం, పరిధి, విజయం... అంటే– ప్రగతి, విస్తరణ స్వాతంత్ర్యం వచ్చాక గత దశాబ్దంలో మాత్రమే తొలిసారి ప్రస్ఫుటమవుతున్నాయి. ఇన్ని విజయాలు కనుల ముందుండగా, పురోగమనం శరవేగంగా సాగుతుండగా, దేశ పౌరుల సామర్థ్యం నిరంతరం పెరుగుతుండగా 2047 నాటికి దేశం వికసిత భారత్‌గా రూపొందాలన్న సంకల్పం నెరవేరుతుందనడంలో సందేహం లేదు. ఏతావాతా భారత్ ఇక ఎక్కడా ఆగదు...విశ్రమించదు... నిరంతరం ముందడుగు వేస్తూనే ఉంటుందనే వాస్తవాన్ని ఈ గణాంకాలన్నీ విశదం చేస్తున్నాయి.

సెమీకండక్టర్ల నుంచి అణుశక్తి దాకా... స్వయంసమృద్ధి నవ శకం

ఈ స్వయంసమృద్ధి ప్రస్థానానికి సెమీకండక్టర్ల రంగమే ఒక తాజా ఉదాహరణ. సెమీకండక్టర్లపై నేటి ప్రపంచవ్యాప్త చర్చలు భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన నాడే మొదలయ్యాయి. కానీ, దీనికి సంబంధించిన ప్రణాళికలేవీ దేశంలో కార్యరూపం దాల్చలేదు. నేటి డిజిటల్, సాంకేతిక ప్రపంచంలో చిప్‌ల ప్రాధాన్యం ఎంతటిదంటే– ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి వైద్య రంగంలో ఉపకరణాల వరకూ ప్రతిదానికీ ఇవెంతో కీలకం. ఇవి లేకపోతే నేడు ప్రపంచమే స్తంభించిపోతుంది. అందుకే,


ముఖపత్ర కథనం

స్థానికం కోసం నినాదం

ఒక మహోద్యమానికి పిలుపు

పుష్కర కాలంలో 'స్థానికం కోసం నినాదం' నుంచి ఉద్భవించిన 'సప్తధార'

స్వదేశీ, 'స్థానికం కోసం నినాదం' పిలుపు గడచిన 12 సంవత్సరాలుగా జాతీయాభివృద్ధికి చోదక శక్తిగా రూపాంతరం చెందింది. నాడు చరఖా-ఖాదీ స్వాతంత్ర్య పోరాటానికి బలమైన చిహ్నాలుగా మారాయి. స్వాతంత్ర్యానంతరం దేశం ఆహార సంక్షోభాన్ని అధిగమించడానికి 'జై జవాన్-జై కిసాన్' నినాదం దోహదం చేసింది. అదే తరహాలో 2014లో మొదలైన 'స్థానికం కోసం నినాదం' కూడా బహుముఖ ప్రభావం చూపింది. ఈ ఒకే ఒక్క పిలుపు... శరవేగ పురోగమనానికి అనేక మార్గాలను సుగమం చేసింది...



స్వయంసమృద్ధి దిశగా భారత్ తన సొంత సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే మూడు పని చేస్తుండగా, మన దేశం ఎగుమతులను కూడా ప్రారంభించింది. మరొక ఏడెనిమిదేళ్లలో దేశవ్యాప్తంగా 5 నుంచి 8 సెమీకండక్టర్ ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి. మరొక స్వయంసమృద్ధ భారత్ పునాదిగా 'వికసిత భారత్'కు బాటలు పడటాన్ని ఇది సూచిస్తుంది.

సెమీకండక్టర్ల రంగంలో భారత్ దశాబ్దాలుగా వెనుకబడిన నేపథ్యంలో స్వయంసమృద్ధ భారత్ సంకల్పం దీని రూపురేఖలను శరవేగంతో మార్చేస్తోంది. ఈ మేరకు 'ఇండియా సెమీకండక్టర్ మిషన్'లో భాగంగా ₹1.64 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో 12

"వికసిత్ భారత్' సంకల్ప సాకారానికి నేడు మనమంతా సమష్టిగా కృషి చేస్తున్న తరుణాన దేశం మనపై కొన్ని ఆశలు పెంచుకుంది... వాటిలో ఒకటి స్వావలంబన. భారత్ స్వయంసమృద్ధిని సాధిస్తేనే అభివృద్ధి చెందిన దేశంగా రూపొందగలదు. ఈ దిశగా శరవేగంతో పురోగమించాలంటే 'స్వదేశీ' మంత్రం అత్యావశ్యకం.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి



ముఖపత్ర కథనం

స్థానికం కోసం నినాదం

‘స్వదేశీ’ ప్రస్థానం
వికసిత భారత్ ప్రస్థానంలో సాధించిన విజయాలు

సంవత్సరం	విజయం
7 ఆగస్టు 1905	బెంగాల్ విభజనకు నిరసనగా ‘స్వదేశీ’ ఉద్యమం ప్రారంభం
2014	‘మేక్ ఇన్ ఇండియా’కు శ్రీకారం
అక్టోబరు 2014	కనీసం ఒక ఖాదీ ఉత్పత్తి కొనుగోలుకు (‘మన్ కీ బాత్’ కార్యక్రమం ద్వారా) పిలుపు
7 ఆగస్టు 2015	తొలి జాతీయ చేనేత దినోత్సవం నిర్వహణ
జూన్-ఆగస్టు 2020	‘మన్ కీ బాత్’ కార్యక్రమం ద్వారా ‘స్థానికం కోసం నినాదం’ పిలుపు.. స్వయంసమృద్ధ భారత్ కార్యక్రమానికి శ్రీకారం
24 జూన్ 2021	టాయ్‌థాన్-2021 ద్వారా ‘స్థానిక బొమ్మల కోసం నినాదం’
27 ఫిబ్రవరి–2 మార్చి 2021	తొలి ‘బొమ్మల మేళా’ (ప్రదర్శన)
డిసెంబరు 2021	₹76,000 కోట్లతో ‘సెమీకాన్ ఇండియా’ కార్యక్రమానికి ఆమోద ముద్ర
ఆగస్టు 2023	₹1.3 లక్షల కోట్లు దాటిన ఖాదీ ఉత్పత్తుల టర్నోవర్ (జాతీయ చేనేత దినోత్సవ ప్రసంగంలో వెల్లడి)
జనవరి 2024	అయోధ్యలో రామలల్లా ప్రాణప్రతిష్ఠ... స్వదేశీ సామగ్రి, కళా నైపుణ్య వినియోగం
6-7 మే 2025	‘ఆపరేషన్ సిందూర్’- స్వదేశీ ఆయుధ సామర్థ్య ప్రదర్శన
అక్టోబరు 2025	ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యప్రణాళికలో ‘స్వదేశీ’: ‘స్థానికం కోసం నినాదం’ మాడ్యూల్ జోడింపు
28 ఫిబ్రవరి 2026	దేశంలో తొలి సెమీకండక్టర్ ప్లాంట్ ప్రారంభం
31 మార్చి 2026	రెండో సెమీకండక్టర్ ప్లాంట్ ప్రారంభం
జూలై 2026	₹1,27,500 కోట్లతో ‘సెమీకాన్ 2.0’కు ఆమోదం
సెప్టెంబరు 2026	12 సెమీకండక్టర్ ప్రాజెక్టులకుగాను ఐదింటిలో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం

ప్రాజెక్టులకు ఇప్పటిదాకా ఆమోదముద్ర పడింది. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోనే తొలి సెమీకండక్టర్ ప్లాంటును ఈ ఏడాది ఫిబ్రవరి 28న, రెండోదాన్ని మార్చి 31న ప్రారంభించారు. అటుపైన 2026 సెప్టెంబరు నాటికి మొత్తం 5 ప్రాజెక్టులు– మొహాలీలోని “మైక్రాన్, కేన్స్ సెమికాన్, సీజీ సెమీ, సీడీఐఎల్ సెమీకండక్టర్” సహా సూరత్‌లోని ‘సుచి సెమికాన్’లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైంది. ఆ తర్వాత చిప్ డిజైన్, పరికరాలు, ముడి పదార్థాల తయారీ, అత్యాధునిక ప్యాకేజింగ్ సామర్థ్యం మెరుగుదలపై దృష్టి సారిస్తూ ₹1,27,500 కోట్లతో ‘సెమీకాన్ 2.0’ కార్యక్రమానికి 2026 జూలైలో ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఈ నేపథ్యంలో ధోలేరాలోని టాటా ఎలక్ట్రానిక్స్–పీఎస్ఎంసీ ఫ్యాబ్ సంస్థ కూడా 2026 డిసెంబరు నాటికి తొలి సిలికాన్ ఉత్పత్తిని ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది.

సెమీకండక్టర్లు ఎంత కీలకమో, కీలక ఖనిజాలకూ అంతే ప్రాధాన్యం ఉంది. సాంకేతిక రంగానికి ఇంధనం అత్యంత కీలకం. ఇది లేనిదే నేటి ఆధునిక ప్రపంచం ఒక్క రోజు కూడా ముందుకు వెళ్లలేదు. చిప్‌లు, కృత్రిమ మేధ లేదా డేటా సెంటర్లు– వీటన్నింటికీ భారీగా విద్యుత్తు అవసరం. కాబట్టే, ‘ఇంధన భద్రత’కు నేడు అత్యంత ప్రాధాన్యం ఉంది. ఈ దిశగా మన దేశం ఇప్పటికే వేగంగా ముందుకు సాగుతోంది.

స్వయంసమృద్ధ భారత్ దిశగా ప్రస్థానాన్ని అవగతం చేసే గణాంకాలివే

501%
అమ్మకాల పెరుగుదల

ఖాదీ







380%
ఉత్పాదనలో వృద్ధి

56%
ఉపాధి కల్పనలో వృద్ధి

2.04
కోట్ల మందికి ఉపాధి కల్పన







(2013-14తో పోలిస్తే 2025-26లో వృద్ధి)

ఇందులో భాగంగా బడ్జెట్లో ప్రకటించిన 'జాతీయ కీలక ఖనిజాల కార్యక్రమం' (నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్), 'కీలక ఖనిజాల కారిడార్' వంటి పటిష్ట చర్యలు చేపట్టింది. ఇప్పుడీ రంగంలో భారత్ సామర్థ్యంపై అనేక దేశాలకు నమ్మకం బలపడుతోంది. సాంకేతికత, స్వావలంబన వైపు సాగే ఈ ప్రస్థానంలో 'ఇంధన భద్రత' మరో కీలక స్తంభంగా రూపుదాల్చింది. చిప్‌లు, కృత్రిమ మేధ లేదా డేటా సెంటర్లు వంటి ఆధునిక సదుపాయాల కోసం భారీ స్థాయిలో విద్యుత్తు అవసరం. ఈ అంశంపై నిశితంగా దృష్టి సారిస్తూ అణుశక్తి రంగంలో ఒక ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని భారత్ నిర్దేశించుకుంది. ఈ మేరకు 2047 నాటికి అణు విద్యుదుత్పాదన సామర్థ్యాన్ని 100 గిగావాట్లకు పెంచాలని సంకల్పించింది. పార్లమెంటులో 'శాంతి' చట్టానికి ఆమోదం ద్వారా ఈ లక్ష్య సాధనకు మార్గం సుగమమైంది. ఈ మేరకు ప్రస్తుత దశాబ్దంలోనే 5 కొత్త అణు రియాక్టర్లను అందుబాటులోకి తేవాలని కూడా లక్ష్యనిర్దేశం చేసుకుంది. ఈ ఏడాదిలోనే 'ఫాస్ట్ బ్రీడర్' అణు సాంకేతికత సాధన

"ఇటీవలి కాలంలో మన పండుగలు ఓ కొత్త సంకల్పంతో ముడిపడ్డాయి... అదే- 'స్థానికం కోసం నినాదం.' ఈ నేపథ్యంలో మనం పండుగ వేడుకలలో స్థానిక కళాకారులు, చేతివృత్తులవారు, వ్యాపారులను కూడా భాగస్వాములను చేసుకుంటున్నాం. ఇక ఈ ఉద్యమాన్ని మరింత వేగిరపరచడం మన కర్తవ్యం.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

ఎలక్ట్రానిక్స్

2025-26లో

₹13.11

లక్షల కోట్ల విలువైన ఉత్పత్తి (2014-15లో ఇది ₹1.9 లక్షల కోట్లు మాత్రమే); అంటే- ఎలక్ట్రానిక్స్ ఉత్పాదనలో 7 రెట్లు వృద్ధి.



2025-26లో

₹4.24

లక్షల కోట్లు (2014-15లో ఇది ₹38,000 కోట్లు మాత్రమే); ఎలక్ట్రానిక్స్ ఎగుమతులలో 11 రెట్లు వృద్ధి.

సెమీకండక్టర్లు

జూలై 15, 2026న

₹1,27,500

కోట్లతో 'సెమీకాన్ 2.0'కు ఆమోదం.



ఆరు రాష్ట్రాల్లో

₹1.64

లక్షల కోట్లకు పైగా పెట్టుబడితో 12 సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం.



ద్వారా భారత్ ఓ కీలక మలుపును అధిగమించింది. అణు ఇంధన స్వావలంబనలో భారత్ స్వయంసమృద్ధి దిశగా ఇదొక గొప్ప విజయం.

భద్రత వ్యవస్థలో స్వయంసమృద్ధితో దేశీయీకరణ సామర్థ్యం నిరూపణ

స్వయంసమృద్ధి సాధన ఆర్థిక శ్రేయస్సుకు పునాది మాత్రమే కాదు... జాతీయ భద్రతకు వెన్నెముక. ఈ మేరకు భారత్ సామర్థ్యం అత్యంత ఉన్నత స్థాయికి చేరిందని 'ఆపరేషన్ సిందూర్' యావత్ ప్రపంచానికి శక్తిమంతంగా నిరూపించింది. పహల్గామ్‌లో అమాయక పౌరుల దారుణ హత్య తర్వాత, ఉగ్రవాదంపై భారత్ నిర్ణయాత్మక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025 మే 6–7 తేదీల్లో రాత్రివేళ 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై గురితప్పని దాడులు చేసింది. ఈ సందర్భంగా భారత్ దేశీయ ఆయుధ సామర్థ్యం ప్రపంచానికి తెలియవచ్చింది. స్వయంసమృద్ధ భారత్ సంకల్పం ఆర్థిక నినాదానికి పరిమితం కాదని, జాతీయ భద్రతకు భరోసా అనే వాస్తవాన్ని భారత వైమానిక రక్షణ వ్యవస్థలు, స్వదేశీ క్షిపణులు, డ్రోన్లు స్పష్టంగా నిరూపించాయి.

బ్రహ్మోస్ వంటి స్వదేశీ క్షిపణులు శత్రువును గడగడలాడించాయి. ఈ వ్యవస్థ శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించింది. ఈ క్షిపణి పేరు వింటే పాకిస్తాన్‌కు నిద్ర కరువవుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తరచూ వ్యాఖ్యానిస్తుంటారు.

రక్షణ రంగంలో సాధించిన స్వయంసమృద్ధి వెనుక ఒక మానవీయ దృక్కోణం కూడా ఉంది. ఏటా దీపావళి పండుగ సమయాన ఇది స్పష్టమవుతూంటుంది. గడచిన 25 ఏళ్లుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏటా సైనికులతో కలసి దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. ఈ సంప్రదాయం ఒక బలమైన సందేశాన్నిస్తుంది. ఇది దేశ ప్రజానీకంలో


మొబైల్

2025-26లో **₹6.27** లక్షల కోట్ల విలువైన మొబైల్ ఫోన్ల ఉత్పత్తి (2014-15లో ₹18,000 కోట్లు మాత్రమే).. అంటే - 33 రెట్లు వృద్ధి.




2025-26లో **₹2.60** లక్షల కోట్ల విలువైన ఎగుమతులు (2014-15లో ₹1,566 కోట్లు మాత్రమే).... అంటే - 165 రెట్లు వృద్ధి.

మొబైల్ తయారీ కర్మాగారాల సంఖ్య



మొబైల్ తయారీ రంగంలోని **12** లక్షల ఉద్యోగాలలో సుమారు 70 శాతం మహిళలే.



99.2% భారత్‌లో వినియోగించే మొబైల్ ఫోన్లలో ఇప్పుడు దేశీయంగానే తయారవుతున్నాయి.

ఉత్పత్తి పరిమాణం పరంగా భారత్ నేడు ప్రపంచంలో రెండో అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీ దేశంగా పరిగణనలో ఉంది.

ఉత్తేజం రగిలించడమే కాకుండా మన సరిహద్దుల భద్రతను సునిశ్చితం చేస్తుంది.

శతాబ్దాల వారసత్వం... స్వదేశీ

'స్వదేశీ' స్ఫూర్తి భారత్‌కు కొత్తదేమీ కాదు... బెంగాల్ విభజన నేపథ్యంలో 1905 ఆగస్టు 7న 'స్వదేశీ' ఉద్యమం ప్రారంభమైంది. అప్పట్లో భారతీయులు విదేశీ వస్తువులను బహిష్కరించి, స్వదేశీ ఉత్పత్తులు వాడాలని నిశ్చయించుకున్నారు. ఇదొక రాజకీయ ఉద్యమానికి పరిమితం కాలేదు... బ్రిటిష్ పాలన వ్యవస్థను ఆర్థికంగా దెబ్బతీసింది. ఫలితంగా 1905-1908 మధ్య దిగుమతులు

"ప్రపంచంలో చాలా వస్తువులను ఇప్పుడు చౌకగా, వేగంగా పొందవచ్చు. కానీ, అవేవీ మన సామర్థ్యాన్ని పెంచవు సరికదా.. దానికి పరీక్ష కూడా పెట్టజాలవు. అందుకే, స్వీయ సామర్థ్యాన్ని మెరుగుపరచుకుంటూ మన ప్రయోజనాలను కాపాడుకోవాలి. ఆ క్రమంలోనే మనం 'స్వయంసమృద్ధ భారత్' సాకారం దిశగా దృఢ సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

ముఖపత్ర కథనం

స్థానికం కోసం నినాదం

రక్షణ రంగం

ఉత్పాదన

2025-26లో

1.78

లక్షల కోట్లు కాగా.. 2014-15లో ₹46,429 కోట్లు మాత్రమే.. అంటే- సుమారు 16 శాతం వృద్ధి నమోదైంది.



ఎగుమతులు

₹38,424 కోట్లు

వృద్ధితో 5,500%

₹686 కోట్ల నుంచి

2014-15 లో



2025-26 లో

బొమ్మలు

ఎగుమతుల విలువ 2025-26లో

$384.7 మిలియన్లుగా నమోదు.

గడచిన నాలుగేళ్లలో ఎగుమతుల వృద్ధి

239%

భారత్ నుంచి

150 కి పైగా దేశాలకు ఎగుమతులు చేరుతున్నాయి.




గణనీయంగా తగ్గాయి. మరోవైపు వస్త్రాలు సహా సబ్బులు, అగ్గిపెట్టెలు, చర్మ ఉత్పత్తులు దేశీయ కర్మాగారాల్లో తయారయ్యాయి. ఈ పరిణామం బ్యాంకింగ్-బీమా సంస్థల స్థాపనకు బీజం వేసింది. ఈ వారసత్వాన్ని కొనసాగిస్తూ 2014 నుంచి 'స్థానికం కోసం నినాదం' ప్రాచుర్యంలోకి వచ్చింది. అటుపైన కోవిడ్-19 మహమ్మారి సమయంలో "స్వయంసమృద్ధ భారత్"తో మరింత ఊపందుకుని సరికొత్త స్వదేశీ ఉద్యమానికి బాటలు పడ్డాయి. ఈ స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం 2015 ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినోత్సవం' నిర్వహణ ద్వారా దానికి శ్రీకారం చుట్టింది. ఇటీవలే ఎన్‌సీఈఆర్‌టీ కూడా "స్వదేశీ: స్థానికం కోసం నినాదం" పేరిట ప్రత్యేక పాఠ్యప్రణాళిక మాడ్యూళ్లను రూపొందించింది. ఎర్రకోట బురుజుల నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు.

ఈ తరహా జాతీయ పురోగమనానికి ఆత్మవిశ్వాసం, జాతీయ భావన అవసరం. భారత్ ఇక ఇతర దేశాల పరాధీనత నుంచి విముక్తి దిశగా స్వయంసమృద్ధి సాధించాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సంకల్పించింది. ప్రపంచవ్యాప్తంగా అనేక ఉత్పత్తులు చౌకగా లేదా వేగంగా లభిస్తున్నప్పటికీ, అవి భారత్ సహజ సామర్థ్యాన్ని పెంచేవి కావు. అలాగే పౌరుల నైపుణ్యం, సమర్థతకు కొలమానం కూడా కాబోవు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తరచుగా చెప్పినట్లు- "మనం వివిధ రకాల సామర్థ్యాన్ని పెంచుకుంటూ స్వీయ ప్రయోజనాలను కాపాడుకోవాలి.

ముఖపత్ర కథనం

స్థానికం కోసం నినాదం

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ)



అమెరికా పెట్టుబడులు 2024-25లో

$81.04

బిలియన్‌ల (తాత్కాలికం) కాగా, 2013-14లో కేవలం $36.05 బిలియన్లు మాత్రమే.

గత 11 సంవత్సరాల్లో

163%

పెరుగుదల నమోదు

సులభతర వాణిజ్యం ర్యాంకు



2019 లో **63**

2014 లో **142**

జౌళి రంగం ఎగుమతులు

₹3,25,339

కోట్లు... 2025-26కుగాను (చేతివృత్తులు సహా) భారత వస్త్ర-దుస్తుల ఎగుమతి విలువపై అంచనా.



1.8%

వృద్ధి

2024-25 ఆర్థిక సంవత్సరంలో

₹3,19,573.2

కోట్లు

కాబట్టే, ఇప్పుడు స్వయంసమృద్ధ భారత్ దిశగా దృఢ సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం.” ఈ సమగ్ర దృక్పథం ఫలితాలుగా ‘మేక్ ఇన్ ఇండియా’, ‘స్వదేశీ’, ‘స్థానికం కోసం నినాదం’ వంటి కార్యక్రమాలు రూపొందాయి. ప్రతి భారతీయుడూ ఇవాళ జాతీయ భావనతో ఈ ఉద్యమాల్లో భాగస్వామి అవుతున్నాడు. దేశంలోని 140 కోట్ల మంది పౌరుల ఏకైక తారక మంత్రం సుసంపన్న భారత్ సాకారం. దీని వెనుక అమృత మహోత్సవ సంవత్సరాన్ని మించి, సర్వవ్యాప్తమైన భావన ఒకటుంది. కోట్లాది యోధుల త్యాగాలు మనకు స్వాతంత్ర్యం సముపార్జించి పెడితే, నేడు ‘స్థానికం కోసం నినాదం’ కార్యక్రమానికి కోట్లాది ప్రజల సమష్టి సంకల్పం, కృషి అండగా నిలుస్తున్నాయి. అంతేగాక స్వదేశీ మంత్రాన్ని అనుసరిస్తూ దేశాన్ని సౌభాగ్య పథంలో నడుపుతున్నాయి.

నాటి తరం స్వతంత్ర భారత్ కోసం తననుతాను అంకితం చేసుకుంది. భారత్ సౌభాగ్యం దిశగా వారి బాటలో నవతరం నవ్య పథంలో ముందుకు సాగడం తక్షణావసరం. అందుకే, ‘స్థానికం కోసం నినాదం’ మంత్రం కేంద్రకంగా ఎర్రకోట ప్రాంగణం నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు ఇలా పిలుపునిచ్చారు... “ఈ మంత్రాన్ని మరింత విస్తృతం చేయడంలో నాకు తోడ్పడాల్సిందిగా ఈ రోజు ప్రతి ఒక్కరినీ, ముఖ్యంగా దేశంలోని ప్రభావశీలురైన వ్యక్తులందర్నీ కోరుతున్నాను. అలాగే, అన్ని రాజకీయ పార్టీలకు, నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మనమంతా ఏకమవుదాం రండి... ఈ అజండా ఏదో ఒక్క రాజకీయ పార్టీకి సొంతం కాదు. భారత్ మన దేశం... కాబట్టి, ‘స్థానికం

అణు విద్యుత్తు

అణుశక్తి మిషన్


- అణు విద్యుదుత్పాదక సామర్థ్యాన్ని 2047కల్లా 100 గిగావాట్లకు పెంచాలని భారత్ లక్ష్య నిర్దేశం చేసుకుంది.

స్థాపిత సామర్థ్యం

- దేశంలో 2026 జూలై 31 నాటికి అణు విద్యుదుత్పాదన సామర్థ్యం 8.78 గిగావాట్లు.



పీఎల్ఐ (ఉత్పత్తి సంధానిత ప్రోత్సాహకం)



ఇందుకోసం

₹2.40

లక్షల కోట్లకు పైగా కేటాయింపు.



మొత్తం **14.15** లక్షల ఉపాధి అవకాశాల కల్పన

ఎగుమతుల విలువ

₹15.12 లక్షల కోట్లకు పైగానే

ఆటోమొబైల్

దేశంలో 2021 నాటి 22.65 మిలియన్ యూనిట్ల వాహన ఉత్పాదనతో పోలిస్తే, 2025 నాటికి

31.03

మిలియన్ యూనిట్లకు పెరుగుదల.

3

కోట్ల ప్రత్యక్ష-పరోక్ష ఉద్యోగాల సృష్టి.



కోసం నినాదం' మనందరికీ మార్గదర్శక సూత్రం కావాలి. దేశీయంగా తయారైన ఉత్పత్తుల కొనుగోలుకు, ఉపయోగానికి కట్టుబడదాం. స్వయంసమృద్ధి దిశగా మన సంకల్పాన్ని బలపరిచే, భారత పౌరుల స్వేదంతో రూపుదిద్దుకునే ఉత్పత్తులను కొందాం. తద్వారా మన ప్రమేయం కనిపించకుండానే ప్రపంచాన్ని మార్చేద్దాం."

ఖాదీ నుంచి బొమ్మల దాకా: క్షేత్రస్థాయి వాస్తవ గాథలు

స్వాతంత్ర్యానికి ముందు చరఖా, ఖాదీ ఒక ప్రజా ఉద్యమానికి చిహ్నాలుగా ప్రకాశించేవి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ఖాదీ మరోసారి జాతీయ ఫ్యాషన్‌కు చిహ్నంగా ఆవిర్భవించింది. దీని ప్రభావం కేవలం భారత్‌కు పరిమితం కాదు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో మెక్సికోలోని ఒయాక్సా ప్రాంత యువకుడొకరు భారత పర్యటనకు వచ్చి, తిరిగి వెళ్లాక స్థానిక గ్రామస్థులకు ఖాదీ తయారీ నేర్పించాడు. నేడు, 'ఒయాక్సా ఖాదీ' ఒక సుప్రసిద్ధ బ్రాండ్‌గా మారింది.

బొమ్మల పరిశ్రమ పురోగమన గాథ కూడా అంతే స్ఫూర్తిదాయకం. బొమ్మల తయారీ సంబంధిత సుసంపన్న సంప్రదాయానికి, భారతీయ ప్రతిష్టకు ఒక వేదికను ఏర్పరచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు సంస్కృతిని ఆవిష్కరణలతో సంధానించి, ప్రపంచవ్యాప్తంగా విస్తరించే స్వయంసమృద్ధ బొమ్మల పరిశ్రమను ప్రోత్సహించేందుకు 2021 జనవరిలో 'టాయ్‌కాథాన్' నిర్వహించింది. ఆ తర్వాత 2021 ఫిబ్రవరి



డిజిటల్ ఆర్థిక వ్యవస్థ

జీడీపీలో సుమారు

12-14%

వాటాను ఈ రంగం సమకూరుస్తుండగా రాబోయే దశాబ్దంలో ఇది 20 శాతానికి చేరుతుందని అంచనా.





'స్టేట్ ఆఫ్ ఇండియాస్ డిజిటల్ ఎకానమీ రిపోర్ట్-2026' ప్రకారం - భారత్ నేడు ప్రపంచంలో 5వ అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా ఉంది.

27 నుంచి మార్చి 2 వరకూ తొలి 'టాయ్ మేళా'ను కూడా నిర్వహించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ - భారత్ తన బొమ్మల అవసరాల్లో సుమారు 80 శాతాన్ని దిగుమతి చేసుకునేదని తెలిపారు. మొత్తం 100 బిలియన్ డాలర్ల అంతర్జాతీయ బొమ్మల మార్కెట్లో భారత్ వాటా 1.5 బిలియన్ డాలర్లు మాత్రమేనని పేర్కొన్నారు. అయితే, గత ఐదేళ్లలో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ ఏడాది జూలై నాటి నివేదిక ప్రకారం- కీలక బొమ్మల విభాగాల్లో భారత్ ఎగుమతులు 2017-18లో 152.7 మిలియన్ డాలర్ల నుంచి 2025-26కల్లా గణనీయంగా పెరిగి 384.7 మిలియన్ డాలర్లకు చేరాయి. అంటే- సుమారు 152 శాతం వృద్ధి నమోదైంది. ఎలక్ట్రానిక్, ఎలక్ట్రానికేతర బొమ్మల ఎగుమతులు దాదాపు 162 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

ముఖ్యంగా ఈ రంగానికి సంబంధించి 2017-18లో భారత్ 213 మిలియన్ డాలర్ల వాణిజ్య లోటును ఎదుర్కొంది. అయినప్పటికీ 2025-26లో 152 మిలియన్ డాలర్ల వాణిజ్య 'మిగులు'ను నమోదు చేయడం విశేషం. గుజరాత్‌లోని రాజ్‌కోట్ నుంచి కర్ణాటకలోని చన్నపట్న, ఆంధ్రప్రదేశ్‌లోని కొండపల్లి-ఏటికొప్పాక, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి దాకా విస్తరించిన సంప్రదాయ బొమ్మల సముదాయాలు ఈ రూపాంతరీకరణకు కేంద్రకంగా ఉన్నాయి. దేశంలోని ఇలాంటి 12 సముదాయాలకు భౌగోళిక సూచీ (జీఐ ట్యాగ్) కూడా ఉంది.

స్వయంసమృద్ధ భారత్‌కు ఐదు మూలస్తంభాలు

1.ఆర్థిక వ్యవస్థ
కాలక్రమేణా రూపాంతరీకరణ కాకుండా ముందడుగు వేయడంపై లక్ష్యనిర్దేశం.. ఆ మేరకు భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించే బృహత్ సంకల్పం



2. మౌలిక సదుపాయాలు
భారత్‌కు ఓ కొత్త గుర్తింపు... 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం దిశగా రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ₹100 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి పెట్టే ప్రణాళిక రూపకల్పన.



3. వ్యవస్థ
ప్రస్తుత 21వ శతాబ్దపు సాంకేతికత ప్రాతిపదికగా యంత్రాంగాల ఏర్పాటు

4. చైతన్యవంతమైన జనాభా
స్వయంసమృద్ధ భారత్‌కు పోటీతత్వ ప్రయోజనం కల్పించగల అంశాల్లో ఇదొకటి.



5. డిమాండ్
డిమాండ్, సరఫరా వ్యవస్థల సామర్థ్యాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవడం.



అంతేకాదు... ఈ వారసత్వం సుమారు 5,000 ఏళ్లనాటిదని విశ్వసిస్తారు.

ప్రతి ఇంటికి.. దుకాణానికి ఒక ప్రతిజ్ఞ

దేశంలోని చిన్న-పెద్ద వ్యాపారులు, దుకాణదారులంతా తాము స్వదేశీ వస్తువులు విక్రయిస్తున్నట్లు తెలిపే బోర్డులను సగర్వంగా ప్రదర్శించాలని ప్రధాన మంత్రి మోదీ ఎప్పుడూ చెబుతుంటారు. స్వదేశీ ఉత్పత్తుల వాడకం బలప్రయోగంతో కాకుండా స్వచ్ఛందంగా పటిష్ట స్థితికి చేరాలన్నది ఆయన ఆకాంక్ష. ఈ సంకల్పాన్ని వివరిస్తూ– "ఇవాళ నేను ప్రతి వ్యాపారిని, దుకాణదారును కోరుతున్నదొకటే.. వాస్తవానికి అది మీ బాధ్యత.. మా చిన్నతనంలో నెయ్యి వ్యాపారులు 'నెయ్యి దుకాణం' అని మాత్రమే బోర్డు పెట్టేవారు. అయితే, కాలక్రమంలో వారు 'స్వచ్ఛమైన నెయ్యి దుకాణం' అంటూ దానికొక విశేషణం తగిలించారు. కాబట్టి, దేశమంతటా గల వ్యాపారులు, దుకాణదారులు స్వదేశీ వస్తువులకు ప్రాచుర్యం దిశగా అలాంటి బోర్డులు ఏర్పాటు చేయాలి. మనం ఆర్థికంగా బలపడటానికే కాకుండా ఇతరులను ప్రభావితం చేయడానికీ 'స్వదేశీ'ని సద్వినియోగం చేసుకోవాలి. ఇదే మన శక్తి.. మన మంత్రం కావాలి" అని ప్రధానమంత్రి సూచించారు. పాఠశాలల్లో స్వదేశీ

ముఖపత్ర కథనం

స్థానికం కోసం నినాదం



దినోత్సవం, వారోత్సవం, స్థానిక ఉత్పత్తుల దినోత్సవం.. వంటి కార్యక్రమాల ద్వారా ఈ స్ఫూర్తిని పెంచాలని కోరారు. ఈ నేపథ్యంలో 2025 సెప్టెంబరులో జాతీయ ఉపాధ్యాయ పురస్కార విజేతలతో ప్రధాన మంత్రి సమావేశమైన సందర్భంగా– విద్యార్థుల సహకారంతో స్వదేశీ ఉద్యమ నాయకత్వ బాధ్యతను ఉపాధ్యాయులకు అప్పగించారు. 'మేక్ ఇన్ ఇండియా' ఇతివృత్తంపై విద్యార్థులకు కేంద్రీకృత ప్రాజెక్టులను కేటాయించాలని కూడా సూచించారు. విద్యార్థులు తమ ప్రాంతాలలో 'స్వదేశీ' సభలు నిర్వహించవచ్చు.. స్వదేశీ, స్థానిక ఉత్పత్తులకు ఒక ప్రత్యేకమైన రోజును నిర్ణయించుకుని, పాఠశాల వేడుకల ద్వారా ఈ భావనను ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చునని చెప్పారు. పిల్లలు తమ ఇళ్లలోని దేశీయ వస్తువుల జాబితాను తయారు చేసి, పాఠశాలకు తెచ్చేలా ప్రోత్సహించాలని సలహా ఇచ్చారు. అలాగే, ఇళ్లలో అటువంటి వస్తువుల సంఖ్యను పెంచడానికి నెలవారీ నిబద్ధతను ఏర్పరచుకోవాలని చెప్పారు. స్వదేశీ ప్రాధాన్యంపై చర్చాగోష్ఠులు నిర్వహించవచ్చునని, పిల్లల పుట్టినరోజున దేశీయ ఉత్పత్తులను బహుమతిగా ఇచ్చే పద్ధతిని అనుసరించవచ్చునని తెలిపారు. దీనివల్ల చిన్నతనం నుంచే స్వదేశీ స్ఫూర్తి పెంపొంది, అంతిమంగా కుటుంబం యావత్తూ దేశీయ ఉత్పత్తుల వైపు మొగ్గే అవకాశం ఉంటుందన్నారు.

వాణిజ్య విధానంలో మార్పులు

కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా 14 కీలక రంగాలను ఎంపిక చేసి, ఉత్పత్తి సంధానిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకానికి శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయ 'వాణిజ్య సౌలభ్య సూచీ'లో భారత్ తన ర్యాంకును మెరుగుపరచుకుంది. ఈ మేరకు 2014 నాటి 142వ స్థానం నుంచి 63వ స్థానానికి దూసుకెళ్లింది. దేశంలోకి 2014–2024 మధ్య వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్డీఐ) $667.4 బిలియన్లు కాగా, ప్రస్తుతం 119 శాతం పెరుగుదలతో కొత్త రికార్డు నమోదైంది. ఈ ఏడాది ఒక్క ఆగస్టు నెలలోనే భారత వస్త్ర ఎగుమతులు ₹29,776 కోట్లకు చేరి, నిరుటితో పోలిస్తే 16.1% పెరుగుదల నమోదైంది. 'ఒక జిల్లా–ఒక ఉత్పత్తి' విధానం సూక్ష్మ సంస్థల పోటీతత్వాన్ని ఇనుమడింపజేసింది.

ఈ దీపావళికీ అదే సంకల్పం

ఈసారి దీపావళి అనేక విధాలుగా ప్రత్యేకత సంతరించుకుంది. సెమీకండక్టర్లు, అణుశక్తి వంటి రంగాలలో దేశం భారీ ప్రగతి సాధించిన సంవత్సరమిది. మరోవైపు రక్షణ రంగ ఎగుమతులు కొత్త రికార్డు సృష్టించగా, స్వదేశీ సైనికశక్తి తన సామర్థ్యం నిరూపించుకుంది. అంతర్జాతీయ పరిస్థితులు అనుక్షణం మారిపోతున్న నేపథ్యంలో స్వావలంబన ఆవశ్యకత మునుపటికన్నా ఎక్కువగా అనుభవంలోకి వస్తోంది. దీనికి సంబంధించి "మీరు ఏది కొన్నా, అది స్వదేశీ ఉత్పత్తిగా ఉండాలి. మీ ఇళ్లను స్వదేశీ ఉత్పత్తులతో అలంకరించండి, 'మేడ్ ఇన్ ఇండియా' బహుమతులు ఇవ్వండి. ఈ దేశపు మట్టి పరిమళం జీవితంలోని ప్రతి అంశంలోనూ గుబాళించనివ్వండి. ఈ విజ్ఞప్తి రాజకీయ పార్టీలకో, ప్రభుత్వాలకో పరిమితం కాదు. ఇది యావద్దేశ భవిష్యత్తుకు సంబంధించినది" అని ప్రధాన మంత్రి మోదీ విస్పష్ట సందేశమిచ్చారు. ఈ సంకల్పంలో భాగంగా ఇతరులతో అనవసరమైన పోలికలకు తావివ్వకుండా స్వీయ ప్రగతిపై దృష్టి సారిస్తూ పరిధిని విస్తృతం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాధినేతగా ప్రధానమంత్రి మోదీ అక్టోబరు 7వ తేదీ నాటికి 25 ఏళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు.

ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ – నా విస్తృత అనుభవంతో చెబుతున్నాను... ఇతరుల మార్గానికి అవరోధాలు కల్పించే ప్రయత్నంలో



మన శక్తిసామర్థ్యాలు వృథా కారాదు. తద్భిన్నంగా మన ఔన్నత్యం కోసం మనదైన బాట వేసుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలి. ఆ మార్గాన్ని మనం ఎంత సద్వినియోగం చేసుకుంటామో అంతగా ప్రపంచం మన సామర్థ్యాన్ని గుర్తిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక స్వప్రయోజనాల ఆధిపత్యం కొనసాగుతున్న నేటి పరిస్థితులలో సంక్షోభాలపై చింతిస్తూ కూర్చోవడం కాకుండా వాటిని అవకాశాలుగా మలచుకోవడం గురించి యోచించాలి. ప్రతి ఒక్కరూ ఈ మార్గంలో నడిస్తే ఏ స్వార్థపూరిత శక్తీ మనను కన్నెత్తి చూడజాలదు. ఇది నా 25 ఏళ్ల పాలనానుభవ సూచన" అని విశదీకరించారు.

వికసిత భారత్ దిశగా...

దేశం 2047లో స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకునే నాటికి 'వికసిత భారత్'గా రూపొందాలనే మహా సంకల్ప సాకారానికి స్వావలంబన, స్వయంసమృద్ధి, స్వదేశీ ప్రతిష్ట నిరంతర స్ఫూర్తినిస్తాయి. 'మేక్ ఇన్ ఇండియా', 'స్వదేశీ', 'స్థానికం కోసం నినాదం' త్రయం శక్తిమంతమైన తారకమంత్రం. భారత అద్భుత ప్రాచీన వారసత్వ పునరుజ్జీవనానికి ఇవి మార్గం సుగమం చేస్తున్నాయి. ఈ పండుగల వేళ – ముఖ్యంగా దీపావళి, ఛఠ్ ఉత్సవాల సమయంలో ప్రతి భారతీయుడు స్వదేశీ దీపాలు వెలిగించాలి. స్థానిక ఉత్పత్తులతో వేడుకలు నిర్వహించుకుంటూ "ఇది స్వదేశీ.. ఇది 'మేడ్ ఇన్ ఇండియా'" అని సగర్వంగా ప్రకటించాల్సిందిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

నిజం చెప్పాలంటే– భారత్ నలుమూలలా నేడు 'స్థానికం కోసం నినాదం' పిలుపు ప్రతిధ్వనిస్తోంది. ప్రజలు కూడా స్థానిక ఉత్పత్తుల కోసం అన్వేషిస్తుండటం జాతీయ ప్రతిష్టకు ప్రతీక. భారతీయతా స్ఫూర్తికి ఈ నినాదం దార్శనికతను జోడించి దేశాన్ని సమున్నత శిఖరాలకు చేర్చాలనే 140 కోట్ల మంది భారతీయుల దృక్కోణం సమష్టి సామూహిక సంకల్పంగా పరిణామం చెందింది. స్థానిక ఉత్పత్తులతోపాటు మార్కెట్లను ప్రోత్సహిస్తూ, భారతీయ వస్తువులను ప్రపంచ వేదికపైకి తీసుకువెళ్లాలని ఈ ఉద్యమం లక్ష్యనిర్దేశం చేసుకుంది. ఈ అమృత కాలంలో 'స్థానికం కోసం నినాదం' పిలుపు ద్వారా భారత సంప్రదాయాలకు, దాని వీరగాథలకు మరింత గొప్ప గుర్తింపు తెచ్చిపెట్టాలని దేశం సంకల్పించింది. ●

భారతీయులు ప్రాణ రక్షకులు
ప్రాణాలు హరించే వారు కాదు



భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ అంతులేని ధైర్యం, సముచిత సమయస్ఫూర్తితో 9/11 తరహా దాడిని విఫలం చేశారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా గల 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణంగా నిలిచారు. అమెరికా, ఇజ్రాయెల్ సహా యావత్ ప్రపంచం ఈ పైలట్‌ను ధీరోదాత్తుడుగా కీర్తిస్తోంది. ఈ సాహసితో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబరు 2న వీడియో కాల్ ద్వారా సంభాషించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. వారిద్దరి సంభాషణలోని ముఖ్యాంశాలు...

ప్రధాన మంత్రి – స్మిత్ గారూ.. నమస్తే!

కెప్టెన్ స్మిత్ – జై హింద్.. నమస్తే సర్!

ప్రధాన మంత్రి – ఎలా ఉన్నారు.. ముఖ్యంగా మీ ఆరోగ్యం ఎలా ఉంది?

కెప్టెన్ స్మిత్ – అంతా బాగుంది సర్... దేవుడి దయవల్ల క్షేమమే.

ప్రధాన మంత్రి – దేశంలోని ప్రజలంతా మీరు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. మీ కోసం అన్ని చోట్లా మృత్యుంజయ మహామంత్ర జపం నిరంతరం కొనసాగుతోంది.

కెప్టెన్ స్మిత్ – అవునా సర్... సంతోషం.

ప్రధాన మంత్రి – మీ ధైర్యం, సహనం, సంక్లిష్ట స్థితిలో మీ సమయస్ఫూర్తి అద్భుతం.. 30 సెకన్ల వ్యవధిలో మీరు చాలా కీలక నిర్ణయాలు తీసుకుని, ఎందరో ప్రయాణికుల ప్రాణాలు రక్షించారు. భారతీయులంటే ప్రాణాలు కాపాడేవాళ్లు తప్ప ప్రాణం తీసేవాళ్లు కాదనే వాస్తవాన్ని యావద్దేశ వాసులు నేడు సగర్వంగా పునరుద్ఘాటిస్తున్నారు.

కెప్టెన్ స్మిత్ – ఖచ్చితంగా, సార్..

ప్రధాన మంత్రి – మీరు తీవ్రంగా గాయపడి, ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, ప్రయాణికుల ప్రాణాలు రక్షించడం కోసం ఆ సమయంలో మీ ప్రాణాలను పణంగా పెట్టారు. మీ త్యాగనిరతితో ముఖ్యంగా 140 కోట్ల మంది దేశ ప్రజల గౌరవాన్ని ఇనుమడింపజేశారు.

కెప్టెన్ స్మిత్ – ధన్యవాదాలు సర్.

ప్రధాన మంత్రి – మీ తల్లిదండ్రులు భూపేంద్ర భాయ్, గీత, మీ జీవిత భాగస్వామి సోనాల్.. లతో మాట్లాడే అవకాశం నిన్న నాకు

లభించింది. మీ తల్లి గీత గారితో నేనొక మాటన్నాను: మీ పేరు 'గీత' కావడం ఒక్కటే కాదు... సాక్షాత్తూ శ్రీకృష్ణుని 'గీతా'సారాన్ని మీరు ఔపోసన పట్టారు. ఆ విలువలతోనే స్మిత్ జీవితాన్ని తీర్చిదిద్దారని చెప్పాను.

కెప్టెన్ స్మిత్ – ఆ మాట పూర్తిగా వాస్తవం సర్.

ప్రధాన మంత్రి – స్మిత్ గారూ... మీ అనుభవాన్ని వివరించండి.

కెప్టెన్ స్మిత్ – సర్.. నాకు అత్యంత ఆదర్శప్రాయుడు, మహనీయుడు మీరే! ఈ సమయంలో మీరు నన్నిలా పలుకరించి యోగక్షేమాలు విచారించడం నాకెంతో గర్వంగా ఉంది. ఆ సమయంలో... నిజమే సర్... మొదట నా ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రయత్నించాను. పెనుగులాటలో కింద పడిపోయాను.. అప్పటికే తీవ్ర గాయాలతో రక్తం ఎక్కువగా పోతోంది. ఆ క్షణంలో ఏదో ఒకటి చేయాల్సిందే.. తప్పదు. అప్పుడు నేనో దృఢ నిశ్చయానికొచ్చాను. ఒకవేళ నేను లేచి నిలబడలేకపోతే పరిస్థితేమిటి? సర్, నేను 17 ఏళ్లుగా విమానాలు నడుపుతున్నాను. ఈ అనుభంలో 11 ఏళ్ల నుంచీ కెప్టెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాను. విమానంలో ఏం జరుగుతుందో కళ్లు మూసుకుని చెప్పగలను.

నేను కింద పడే సమయానికే విమానం వేగంగా భూమ్మీదకు జారిపోతోందని నాకు అర్థమైంది. ఇక చివరి ప్రయత్నం చేయక తప్పదని నాకు స్పష్టంగా తెలుసు– "స్మిత్.. నువ్వలా చేయగలిగితే"ననే తలపు కలిగింది. కేబిన్ తలుపు అందుబాటులో ఉంది... మరోవైపు పెనుగులాట కొనసాగుతూనే ఉంది.. అయినా, అతికష్టంతో నేను తలుపు తెరవగలిగాను సర్. దీంతో ప్రయాణికులు కూడా నాకు తోడు నిలిచారు. విమానం మళ్లీ గాడిన పడటంలో వారందరి పాత్ర కూడా ఉంది. ఎంతో కొంత స్పృహతో ఉన్నాను కాబట్టి, నా కోసం నేనే కాకుండా, ప్రయాణికులలో ఏ ఒక్కరికీ ముప్పు రాకూడదని సంకల్పం తీసుకున్నాను. చివరకు ఇక్కడ, సౌదీలో... నాకు ఇంతకన్నా మంచి సంరక్షణ లేదా వైద్యం లభించేది కాదు. సర్, నేను... ఏ క్షణంలోనూ సంయమనం కోల్పోలేదు. సానుకూల దృక్పథంతో ముందుకెళ్లాను. జీవితంలో నాకు ఏదైనా బాధ కలిగితే మనసులోనే హనుమాన్ చాలీసా పఠించడం అలవాటు. అదేవిధంగా ఆ సమయంలోనూ హనుమాన్ చాలీసా పఠనం సాగుతూనే ఉంది. నన్ను కాపాడింది ఆ దేవుడేనని నాకు తెలుసు... ఇప్పుడు, సర్.. నాకు ఆదర్శప్రాయుడైన మీరు స్వయంగా నా కుశలం వాకబు చేయడం ఎంతో గర్వంగా అనిపిస్తోంది. ఇంతకు ముందు ఆ భావన కలగలేదుగానీ, ఇప్పుడు కలుగుతోంది. అప్రయత్నంగానే కన్నీరుబుకుతోంది... మీ సమక్షంలో కన్నీరు పెడుతున్నందుకు క్షమించండి.

ప్రధాన మంత్రి – స్మిత్.. నా సమక్షంలో కాకపోతే ఇంకెక్కడ మీరు భావోద్వేగానికి గురికాగలరు?

కెప్టెన్ స్మిత్ – సర్... మీతో మాట్లాడే అవకాశం వస్తుందని నేనెన్నడూ కలలో కూడా ఊహించలేదు.

ప్రధాన మంత్రి – సోదరా! మీరెంత ఎంత గొప్ప పని చేశారంటే– ఇవాళ దేశ ప్రజలే కాదు... యావత్ ప్రపంచ ప్రజానీకం మిమ్మల్ని చూడాలని, మీతో మాట్లాడాలని కుతూహలంతో ఉన్నారు. ఇక హనుమాన్ చాలీసా గురించి మీరు చెప్పింది విన్నపుడు – అటువంటి విలువలతో మిమ్మల్ని పెంచిన తల్లిదండ్రులు భూపేంద్ర, గీత దంపతులకు శిరసాభివందనం చేశాను.

కెప్టెన్ స్మిత్ – సర్, ప్రతి ఉదయం నేను ప్రార్థన చేసే వేళ రెండేళ్ల నా కుమారుడు ఒడిలో కూర్చుంటాడు.. అప్పుడు నేను హనుమాన్ చాలీసా వినిపిస్తాను... మనం మాతృభూమికి దూరంగా జీవించాల్సి వచ్చినా, మన సంస్కృతికి ఎన్నడూ దూరం కారాదన్నది నా నిశ్చితాభిప్రాయం.

ప్రధాన మంత్రి – మీరన్నది అక్షరాలా నిజం.

కెప్టెన్ స్మిత్ – ఇప్పుడు నేనిక్కడున్నా, విదేశంలో ఉన్నానన్న భావనే నాలో కలగడం లేదు. ఆసుపత్రి సిబ్బంది సహా ప్రతి ఒక్కరూ ఎంతో ఆదరాభిమానాలు చూపుతూ, శ్రద్ధ తీసుకుంటున్నారు.

ప్రధాన మంత్రి – మీకొక విషయం తెలిసి ఉండకపోవచ్చు.. సవర్‌కుండ్ల, వధవాన్ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఎంతో భావోద్వేగ వాతావరణం సృష్టించారు. వాస్తవానికి మీరు క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ నిన్న అన్ని చోట్లా ఆలయాల్లో ప్రార్థనలు, పూజలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పుణ్యక్షేత్రాల్లో హారతి ఇచ్చారు. మీరు త్వరగా కోలుకుని, తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ మీకు స్వాగతం పలకడానికి దేశమంతా ఆసక్తితో ఎదురుచూస్తోంది.

ప్రధాన మంత్రి – మిమ్మల్ని శ్రద్ధగా చూసుకుంటున్న సౌదీ, యూఏఈ ప్రభుత్వాలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు చెబుతున్నాను. స్మిత్.. మీకెప్పుడు అవసరమనిపించినా, ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే ఉంటానని మరచిపోకండి.

కెప్టెన్ స్మిత్ – ధన్యవాదాలు సర్.

ప్రధాన మంత్రి – మనం నేరుగా కలిసినప్పుడు ఈ సంఘటన గురించి ఆమూలాగ్రం తెలుసుకుంటాను. మొబైల్ ద్వారా మీతో ఇలాంటి అంశాలపై చర్చించడం నాకిష్టం లేదు.

కెప్టెన్ స్మిత్ – అలాగే సర్.

ప్రధాన మంత్రి – యావద్దేశం మీకు అండగా ఉంది.. ఇక కోలుకోవడంపైనే పూర్తిగా దృష్టి నిలపండి.

కెప్టెన్ స్మిత్ – ధన్యవాదాలు సర్.

ప్రధాన మంత్రి – మీరు నమ్మే దైవం సదా మిమ్మల్ని ఆశీర్వదించుగాక!





“దేశంలో 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార మాధ్యమంగా మారడమే కాకుండా సుపరిపాలనకు కీలక ఉపకరణంగానూ ఆవిర్భవించింది. మా ‘డిజిటల్ ఇండియా’ దార్శనికతకు ఇదే మూలస్తంభం.

-నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

డిజిటల్ సంధానంతో భవిష్యత్తుకు నవ్య దిశ

గడచిన దశాబ్ద కాలంలో టెలికాం, భారత డిజిటల్ సంధాన రంగం అసాధారణంగా విస్తరించాయి. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలోనూ టెలికాం టవర్లు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌లు విస్తరించడంవల్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు నవోత్తేజం లభించింది. ఈ వృద్ధిని మరింత వేగిరం చేయడం సహా రాబోయే దశాబ్దపు డిజిటల్-టెలికమ్యూనికేషన్ల ప్రస్థానం దిశగా భారత్ ఒక భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవల ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 10వ మహాసభల ప్రారంభోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. సాంకేతికత, పరిశోధన, పరిశ్రమ, పెట్టుబడులు, ఆలోచనల.. కూడలిగా మారగల వేదికగా ‘ఐఎంసీ’ని రూపుదిద్దాలని ఈ సందర్భంగా ఆయన నిర్దేశించారు.

న్యూఢిల్లీలో అక్టోబరు 7 నుంచి 10 వరకూ నిర్వహించిన ‘ఇండియా మొబైల్ కాంగ్రెస్’ (ఐఎంసీ) దేశ పురోగమనాన్ని, భవిష్యత్ ఆకాంక్షలను ప్రతిబింబించింది. ఈ మహాసభల ప్రారంభోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ – గడచిన దశాబ్దంలో దేశవ్యాప్తంగా టెలికాం మౌలిక సదుపాయాల విస్తరణ అసాధారణంగా కొనసాగిందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లోనూ టవర్లు ఏర్పాటు కాగా, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌లు అద్భుతంగా విస్తరించాయని చెప్పారు. మరోవైపు డేటా మరింత చౌకగా లభిస్తుండటంతో కొత్త ఆర్థిక రంగాల ఆవిర్భావానికి బాటలు పడ్డాయి. ముఖ్యంగా సాంకేతికత, వినోదం, విద్యా రంగాలలో కొత్త వినియోగదారుల సమూహాన్ని, నవతరం కంటెంట్ సృష్టికర్తలను ఈ పరిణామం ఎంతగానో ప్రోత్సహించిందని తెలిపారు. ప్రత్యేకించి టెలికాం రంగ విప్లవంతో భారత పౌరులు ప్రత్యక్ష లబ్ధిదారులయ్యారని పేర్కొన్నారు.

అత్యంత వైవిధ్యం నిండిన ఈ దేశాన్ని సాంకేతికత ఏ విధంగా ఏకీకృతం చేసిందో వివరిస్తూ – గతంలో దైనందిన జీవితానికి ఆటంకంగా పరిణమించిన అనేకానేక భౌగోళిక-భాషాపరమైన అవరోధాలను మొబైల్ సంధానం క్రమపద్ధతిలో తొలగించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. డిజిటల్ రూపాంతరీకరణకు ముందు ప్రాథమిక బ్యాంకింగ్, ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ సేవలు తదితరాల కోసం పౌరులు పట్టణ కేంద్రాలకు రావాలంటే పెద్ద మొత్తంలో సమయం, డబ్బు ఖర్చు చేయాల్సి వచ్చేదని ఆయన గుర్తు చేశారు. అయితే, ఈ వైవిధ్యాన్ని మొబైల్ అనుసంధానం సౌకర్యాలతో జోడించింది.

డిజిటల్ పరిపాలన పరిస్థితులను పూర్తిగా మార్చేసింది. పందలాది ప్రభుత్వ సేవలు నేడు అరచేతిలోని మొబైల్ ఫోన్లోనే అందుతున్నాయి. ప్రభుత్వ సహాయం ఇప్పుడు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతోంది.

కోవిడ్-19 మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన వేళ, భారత్‌లో కూడా దాదాపు అన్ని రంగాలూ స్తంభించాయి. అయినప్పటికీ కార్యాలయాల్లో పనులు, బ్యాంకింగ్ కార్యకలాపాలు, విద్యాభ్యాసం కొనసాగాయి. మన దేశంలో డిజిటల్ వ్యవస్థ విస్తృతి కారణంగానే ఈ రూపాంతరీకరణ సాధ్యమైంది. మొబైల్, ఇంటర్నెట్ సంధానం వల్ల విద్య, ఆరోగ్య సంరక్షణ, చెల్లింపు వ్యవస్థలు సహా ప్రభుత్వ సేవలు

ఐఎంసీ-2026 ఇతివృత్తం: అవధులెరుగని విస్తరణ

- **సృజన:** భవిష్యత్తుకు రూపకల్పన
- **సంవర్ధనం:** వృద్ధికి నవోత్తేజం
- **భద్రత:** విశ్వసనీయత బలోపేతం
- **సాధికారత:** అవకాశాల విస్తరణ

ఐఎంసీ-2026 నాలుగు మూలస్తంభాలు



డిజిటల్ పర్యావరణ వ్యవస్థ సామర్థ్య ప్రదర్శన

- పీఎం కిసాన్ సమ్మాన్ నిధిలో భాగంగా రైతుల బ్యాంకు ఖాతాలకు ₹4 లక్షల కోట్లకు పైగా నగదు బదిలీ.
- డీబీటీ ద్వారా సుమారు ₹50 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ.
- ఈ వ్యవస్థతో అవినీతికి అడ్డుకట్ట.. ₹5 లక్షల కోట్ల మేర ప్రభుత్వ నిధులు ఆదా.
- దేశవ్యాప్తంగా ఏదో ఒక గేమింగ్ వ్యవస్థతో 50 కోట్ల మందికి పైగా ప్రజల అనుసంధానం.
- దేశమంతటా 5.5 లక్షలకు పైగా బేస్ స్టేషన్లతో 5జి నెట్‌వర్క్‌కు తోడ్పాటు.
- దేశంలో 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం పది రెట్లు పెరుగుదల.

తొమ్మిది ప్రధాన రంగాలు

2026 సదస్సులో జోడింపు

- 5జీ, 6జీ
- భావితరం ఏఐ నెట్‌వర్క్‌లు
- సెమీకండక్టర్లు
- భౌగోళికేతర నెట్‌వర్క్‌లు
- సైబర్ భద్రత
- క్వాంటమ్ కమ్యూనికేషన్
- వాణిజ్య సంస్థల రూపాంతరీకరణ
- వృత్తాకార ఆర్థిక వ్యవస్థ
- ఈఎస్‌జీ - ఎలక్ట్రానిక్స్ తయారీ



ఐవ మొబైల్ కాంగ్రెస్ నాటి ప్రధాన రంగాలు


- అత్యాధునిక రవాణా
- స్టేడియం తరహా అనుభవం
- పారిశ్రామిక రోబోటిక్స్
- రవాణా సాంకేతికతలు

ఐఎంసీ-2026 కీలకాంశాలు...

- **100** కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు
- **900** మందికి పైగా మేధావుల భాగస్వామ్యం
- **500** కు పైగా ప్రదర్శన సంస్థలు, వాటాదారులు
- **600** కు పైగా అంకుర సంస్థలు
- **1.5** లక్షల మందికి పైగా భాగస్వాములు
- **120** కి పైగా చర్చా గోష్ఠులు

సాంకేతికతతో 'పౌర ప్రయోజనం'

మొబైల్ ఫోన్లు కేవలం చాటింగ్‌కు పరిమితం కాదు..



నిరంతరాయంగా ప్రజలకు అందాయి.

'దీక్ష' వేదిక ఆన్‌లైన్ విద్యాభ్యాసాన్ని సులభతరం చేసింది... కోవిడ్-19 ప్రారంభం నుంచి 2022 జూలై వరకూ ఈ వేదిక ద్వారా 500 కోట్లకు పైగా అభ్యసన కార్యక్రమాలు, సుమారు 6,000 కోట్ల నిమిషాల అభ్యసన సమయం నమోదయ్యాయి. ఈ డిజిటల్, ఆన్‌లైన్ విద్యా వేదికలతో ప్రస్తుతం దాదాపు 25 కోట్ల మంది విద్యార్థులను అనుసంధానించే ప్రయత్నాలు సాగుతున్నాయి.

ప్రధాని మోదీ పాల్గొన్న కార్యక్రమాన్ని పూర్తిగావీక్షించడానికి 'క్యూఆర్' కోడ్‌ను స్కాన్ చేయండి.



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్‌సీ) శతాబ్ది వేడుకలు

సుపరిపాలనకు నిదర్శనం

ప్రజల పక్షాన పాలన

వికసిత భారత్ దిశగా దేశానికి నేడు కావాల్సిన పాలన వ్యవస్థ ప్రస్తుతం యూపీఎస్‌సీ, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్లపై గణనీయంగా ఆధారపడి ఉంది. గడచిన 100 ఏళ్లుగా యూపీఎస్‌సీ తన విశ్వసనీయతను నిరంతరం పటిష్టం చేసుకుంటూ వచ్చింది. ఈ వ్యవస్థ స్వయంప్రతిపత్తి, నిష్పాక్షికత, అభ్యర్థుల ప్రతిభకు ఇచ్చే ప్రాధాన్యం, గోప్యత, పారదర్శక ప్రక్రియలు దానికొక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఈ నేపథ్యంలో అక్టోబరు 1న న్యూఢిల్లీలోని 'భారత్ మండపం'లో యూపీఎస్‌సీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ- భారత్ కొత్త పని సంస్కృతికి అవసరమైన మూడు సూత్రాలు... 'ప్రజల పక్షాన నిలవడం, చురుగ్గా స్పందించడం, సుపరిపాలన'ల గురించి వివరించారు..

ఈ వ్యవస్థకు 1926లో పునాది పడిన నేపథ్యంలో నాటి ప్రాథమ్యాలతో పోలిస్తే నేటి పరిస్థితులు పూర్తిగా భిన్నం. అప్పట్లో వ్యవస్థ ఏదైనా దాని నిబద్ధత, దృష్టి.. వగైరాలన్నిటికీ బ్రిటిష్ పాలన ప్రయోజనాలే పరమావధిగా ఉండేవి. అయితే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక స్వతంత్ర భారత్ ఆశయాలు – పాలన అవసరాలు ప్రధాన లక్ష్యాలుగా మారాయి. నాటినుంచీ కొన్ని దశాబ్దాలుగా యూపీఎస్‌సీ తన వంతు బాధ్యతలను అత్యుత్తమంగా నిర్వర్తించింది. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ... నేటి వేడుక ద్వారా యూపీఎస్‌సీ తన 100 ఏళ్ల ప్రస్థానాన్ని మాత్రమేగాక, అత్యున్నత వారసత్వాన్ని కూడా చాటుకుంటున్నదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. లక్షలాది యువత ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు, లక్ష్యాలకు ఇదొక ప్రతీకగా ఆయన అభివర్ణించారు. ఈ వ్యవస్థపై ప్రతి భారతీయుడికీ గల నమ్మకానికి ఉదాహరణ ఈ వేడుక. ఈ వందేళ్ల ప్రయాణంలో తరాలు, ప్రభుత్వాలు, సాంకేతికతలు.. పార్శ్వప్రణాళికలు.. ఇలా ఎన్నో మారిపోయాయి. కానీ, 'యూపీఎస్‌సీ'పై నమ్మకం మాత్రం సడలిపోలేదు. సంస్థకు గల అత్యంత కీలక ఆస్తులలో ఒకటి చెక్కుచెదరని ఈ విశ్వాసమే.

ఓర్పు.. వివేకం.. ధైర్యసాహసాలకు నిదర్శనం

ఈ కార్యక్రమం సందర్భంగా 'ఫ్లైదుబాయ్' విమానం 'FZ1073'ను నడిపే పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలను ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విమాన సారథి (కెప్టెన్) ప్రదర్శించిన సహనం, వివేకం, ధైర్యసాహసాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఈ మేరకు– "భారతీయుడైన ఈ పైలట్ 9/11 తరహా విషాదం పునరావృతం కాకుండా అడ్డుకున్నాడు" అంటూ

ఒకనాడు ఎలాంటి పరిస్థితులు ఉండేవంటే- ప్రభుత్వమే సర్వోన్నత సంరక్షకురాలు, పోషకురాలు అనే భావన రాజ్యమేలేది. కానీ, నేడు 'పార దేవో భవ' (పౌరుడే దైవం) అన్నది మా పాలనకు ప్రాతిపదిక. అంటే- ఈ దేశ పౌరుడు మాకు దైవంతో సమానం... పౌరులకు సేవ చేయడమే మా అత్యంత ప్రాధాన్యం.

నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి



ప్రధాని మోదీ కార్యక్రమం పూర్తిగా చూడటం కోసం ఈ 'క్యూఆర్' కోడ్ స్కాన్ చేయండి

స్మారక నాణెం, తపాలా బిళ్ల ఆవిష్కరణ

- యూపీఎస్‌సీ శతవార్షికోత్సవ స్మారక నాణెం, ప్రత్యేక తపాలా బిళ్ళ సహా 'యూపీఎస్‌సీ విధానాలకు రూపుదిద్దిన 100 చారిత్రక నిర్ణయాలు' పేరిట పుస్తకాన్ని కూడా ఆవిష్కరించారు.
- ఈ సందర్భంగా భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తిలకించారు. ఇది యూపీఎస్‌సీ వందేళ్ల ప్రస్థానాన్ని ప్రతిబింబించింది.
- నిరుడు అక్టోబరు 1న ప్రారంభమై ఏడాది పాడవునా కొనసాగిన వేడుకల ముగింపు నేపథ్యంతోపాటు 1926లో ఏర్పాటైన యూపీఎస్‌సీ 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.
- రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల చైర్‌పర్సన్‌లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్‌సీ అధికారులు, దేశవ్యాప్తంగా గల ఇతర భాగస్వాములు కూడా ఇందులో పాల్గొన్నారు.
- యూపీఎస్‌సీ ఆధ్వర్యాన సెప్టెంబరు 30, అక్టోబరు 1న నిర్వహించిన రెండు రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈ వేడుక సాగింది.
- తొలిరోజున భారత్ మండపంలో నిర్వహించిన 'శతవార్షిక వేడుక – మంథన్'లో ప్రముఖ వక్తలు ప్రసంగించగా, ఆ తర్వాత వివిధ అంశాలపై ప్యానెల్ చర్చలు నిర్వహించారు.

విస్తృత ప్రతిభా నిధి

1976

- **యూపీఎస్‌సీ 1976లో తన 50వ వార్షికోత్సవం నిర్వహించిన నేపథ్యంతో పోలిస్తే, ప్రస్తుత ఏడాది పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య 45 రెట్లకు మించి పెరిగింది.**

1952

- **ఈ ఏడాది (1952) సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరైన అభ్యర్థులలో మహిళల వాటా కేవలం 3 శాతం కాగా, నేడు 30 శాతానికి పైగా నమోదవుతోంది.**

2014

- **యూపీఎస్‌సీ చరిత్రలో ఇప్పటిదాకా నలుగురు మహిళలు చైర్‌పర్సన్‌లుగా పని చేశారు... వీరిలో ముగ్గురు 2014 తర్వాత నియమితులైన వారే కావడం విశేషం.**

ఇజ్రాయెల్ ప్రధాని ప్రశంసించడం ప్రతి పౌరుడిలోనూ గర్వభావం నింపిందని చెప్పారు. చివరగా- "స్మిత్ దీర్ఘాయురారోగ్యాలతో వర్ధిల్లేలా ఆ దైవాన్ని ప్రార్థించాలని దేశ ప్రజలందరినీ కోరుతున్నాను. భారత్ కీర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మన సోదరుడు స్మిత్‌కు సగౌరవంగా వందనం చేస్తున్నాను" అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ●

పీఎం-జన్‌మన్‌కు మూడేళ్లు

గిరిజన సమాజ అభ్యున్నతి...
గిరిజనుల ఆత్మగౌరవ వేడుకలతో భావితరాలకు స్ఫూర్తి

"నా దేశ భావితరాలకు ఒక విషయం తెలియాలి. నా గిరిజన సోదరులు అడవుల్లో, కొండల్లో కనీసం ఒంటినిండా దుస్తులు కూడా లేని పరిస్థితుల్లో జీవించినా, భారతమాత స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేయడానికి ఏనాడూ వెనుకాడలేదు. వారికి గౌరవం, ఆదరణ దక్కాలి. భావితరాలు వారి నుంచి స్ఫూర్తి పొందాలి." ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికత ఫలితంగానే 2021 నుంచి ప్రతి నవంబర్ 15న 'జనజాతీయ గౌరవ్ దివస్' నిర్వహించడం ప్రారంభమైంది. అనంతరం 2023లో 'ప్రధానమంత్రి జనజాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్' (పీఎం-జన్‌మన్) ప్రారంభించారు. దీని ద్వారా 75 అత్యంత బలహీన గిరిజన సమూహాల (పీవీటీజీలు) అభ్యున్నతికి చర్యలు చేపట్టారు.

జనాభా లెక్కలు 2011 ప్రకారం భారతదేశంలో 750 గిరిజన సమూహాలు ఉన్నాయి. వీరి మొత్తం జనాభా 10.45 కోట్లు. వీటిలో 75 సమూహాలను అత్యంత బలహీన స్థితిలో ఉన్న గిరిజన సమూహాలుగా గుర్తించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, అటల్ బిహారీ వాజ్‌పేయీ నేతృత్వంలోని ప్రభుత్వం వారి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ వర్గాల ఆశలు, ఆకాంక్షలను అర్థం చేసుకునేందుకు తీవ్రంగా కృషి చేసింది. 1999లో గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. గిరిజన సమాజ అభ్యున్నతి, సంక్షేమం కోసం 89వ రాజ్యాంగ సవరణ ద్వారా జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం గత 12 ఏళ్లుగా గిరిజనుల గొప్పతనాన్ని, ఖ్యాతిని, దేశానికి వారు అందించిన సేవలను ప్రముఖంగా చాటుతోంది. భావితరాలు వారి పాత్రను గౌరవించేలా చర్యలు తీసుకుంటోంది. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు, వలస పాలన వ్యతిరేక పోరాటకారుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా నవంబర్ 15న 'జనజాతీయ గౌరవ్ దివస్' నిర్వహిస్తున్నారు. బిర్సా ముండా 1874లో జన్మించారు. ఆయన 150వ జయంతిని పురస్కరించుకుని 2024-25 సంవత్సరాన్ని కూడా జనజాతీయ గౌరవ్ వర్ష్ గా కూడా నిర్వహించారు.

పీఎం-జన్‌మన్... సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో మెరుగుదల

గిరిజన సమాజాల కోసం భారత ప్రభుత్వం 'ప్రధానమంత్రి జనజాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్' (పీఎం-జన్‌మన్), 'ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' (డీఏజేజీయూఏ) వంటి పలు

> **గిరిజన సమాజం కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను, ప్రత్యేక బడ్జెట్‌ను ఏర్పాటు చేసింది అటల్ జీ ప్రభుత్వమే. మా ప్రభుత్వ హయాంలో గిరిజన సంక్షేమ బడ్జెట్ గతంతో పోలిస్తే ఆరు రెట్లు పెరిగింది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*





పీఎం-జన్‌మన్‌లో భాగంగా చేపట్టిన చర్యలు

చర్య	ఆమోదించిన సంఖ్య
పీఎంఏవై-జీలో భాగంగా గృహాలు	4.82 లక్షలు
పీఎంజీఎస్‌వైలో భాగంగా రహదారులు	7,992 కి.మీ.
జేజేఎంలో భాగంగా ఆమోదించిన గ్రామాలు	18,756
సంచార వైద్య విభాగాలు	831
ఆమోదించిన అంగన్‌వాడీ కేంద్రాలు	2,498
సర్వశిక్షా అభియాన్‌లో భాగంగా ఆమోదించిన పనులు	500
విద్యుదీకరణకు ఆమోదించిన గృహాలు	1.54 లక్షలు
కనెక్టివిటీ సదుపాయానికి ఎంపికైన ఆవాసాలు	4,347
అభివృద్ధి కేంద్రాలు, బహుళ ప్రయోజన కేంద్రాలు	1,540
వన్ ధన్ వికాస్ కేంద్రాలు	500

ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్‌తో గిరిజనుల అభ్యున్నతికి 25 చర్యలు

గిరిజన గ్రామాల్లో సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు 17 మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2024 అక్టోబర్ 2న 'ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్'ను ప్రారంభించారు. రాబోయే ఐదేళ్లలో 63,843 గ్రామాల్లో వైద్యం, విద్య, అంగన్‌వాడీ సేవలు సహా మౌలిక సదుపాయాల లోటును పూడ్చేందుకు 25 చర్యలు చేపట్టడం ఈ కార్యక్రమ లక్ష్యం. 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 549 జిల్లాల్లో నివసిస్తున్న 5 కోట్ల మందికి పైగా ప్రజలకు జీవనోపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి సారిస్తోంది.

పీఎంపవై-జీలో భాగంగా
20 లక్షల ఇళ్ల నిర్మాణం.

పీఎం ఉజ్వల యోజనలో భాగంగా
25 లక్షల ఎల్‌పీజీ కనెక్షన్లు.

25,000 కి.మీ.
రహదారుల నిర్మాణం.

1,000
సంచార వైద్య విభాగాల ప్రారంభం.

- 'హర్ ఘర్ నల్ సే జల్' పథకాన్ని అన్ని గ్రామాలకు విస్తరించడం.
- 2,000 సంస్థల్లో భవనాల పైకప్పులపై సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు.
- పోషణ్ 2.0లో భాగంగా 2,000 కొత్త అంగన్‌వాడీల ప్రారంభం.
- సమగ్ర శిక్షా అభియాన్‌లో భాగంగా 1,000 హాస్టళ్ల నిర్మాణం.
- 1,000 వన్ ధన్ వికాస్ కేంద్రాలు, 30 నైపుణ్య కేంద్రాలు.
- 700 పోషణ్ వాటికలు; 1,000 హోమ్‌స్టేలు

పథకాలను ప్రారంభించింది. ఇవి ఆ సమాజాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తున్నాయి.

2023లో 'జనజాతీయ గౌరవ్ దివస్' సందర్భంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన పీఎం-జన్‌మన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా అత్యంత బలహీన గిరిజన సమూహాల (పీవీటీజీలు) సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోంది. ఈ కార్యక్రమానికి రూ.24,000 కోట్లకు పైగా నిధులు కేటాయించారు. సురక్షిత గృహాలు, స్వచ్ఛమైన తాగునీరు, విద్య, వైద్యం, పోషకాహార సదుపాయాలు, రహదారులు, టెలికమ్యూనికేషన్ అనుసంధానం, విద్యుత్ లేని ఇళ్లకు కరెంటు, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా పీవీటీజీ వర్గాల పురోగతి కోసం తొమ్మిది మంత్రిత్వ శాఖలు కలిసి 11 రకాల చర్యలు అమలు చేస్తున్నాయి.

మొబైల్ యాప్ ద్వారా సమాచార సేకరణ

పీఎం-జన్‌మన్ పరిధిలోకి వచ్చే గ్రామాలు, ఆవాసాల్లో పీవీటీజీ జనాభా, మౌలిక సదుపాయాల పరిస్థితిపై సమాచారాన్ని పీఎం గతిశక్తి మొబైల్ అప్లికేషన్ ద్వారా సేకరించారు. ఈ వివరాల ప్రకారం 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 12.36 లక్షల పీవీటీజీ కుటుంబాలు ఉన్నాయి. వీరి మొత్తం జనాభా 48.52 లక్షలు. అత్యంత బలహీన స్థితిలో ఉన్న 75 గిరిజన సమూహాలు (పీవీటీజీలు) గిరిజన సమాజంలో అత్యధికంగా వెనుకబడిన వర్గాలు. సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో ఇవి ఎంతోకాలంగా అభద్రతను ఎదుర్కొంటున్నాయి. ●



బ్లూమ్‌బర్గ్ | న్యూ ఎకానమీ ఫోరమ్ 2026

బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగం

శక్తి తో సాధికారత

అసలు ప్రశ్న అధికారం ఎవరి చేతుల్లో ఉందన్నది కాదు, దాన్ని ఎలా ఉపయోగిస్తున్నారన్నదే. సాంకేతిక పరిజ్ఞాన ఫలాలు కొద్దిమందికే పరిమితమవుతాయా, లక్షలాది మందికి కొత్త అవకాశాలు సృష్టిస్తాయా? జ్ఞానం కొందరి దగ్గరే ఉండిపోతుందా, ప్రతి వ్యక్తి సామర్థ్యాన్ని పెంచుతుందా? అక్టోబర్ 13న న్యూఢిల్లీలో జరిగిన బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో ఈ ప్రశ్నలను ప్రస్తావించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, "ఈ రోజు నేను ఒక దార్శనికతతో మీ ముందుకు వచ్చాను, అదే 'పవర్ టు ఎంపవర్'..." అని పేర్కొన్నారు.

మనకు ఒక సూక్తి ఉంది: విద్యా వివాదాయ ధనం మదాయ, శక్తిః పరేషాం పరి-పీడనాయ। ఖలస్య సాధోః విపరీతమ్ ఎతత్, జ్ఞానాయ దానాయ చ రక్షణాయ॥ దీని సారాంశం ఏమిటంటే జ్ఞానం, సంపద, శక్తి ఉన్నవారు వాటిని ఎలా ఉపయోగిస్తున్నారనేదే ముఖ్యం. అంటే శక్తి అసలు విలువ దాన్ని ఏ ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్నామన్న దానిపైనే ఆధారపడి ఉంటుంది. నేటి కాలంలో ఇది ఎంతో ముఖ్యమైన అంశం. ఇతరులను శక్తిమంతులను చేసేందుకు శక్తిని ఉపయోగించాలనే మానవతా దృక్పథం కేవలం ఇతరులకు బోధించేందుకు ఉద్దేశించినది కాదని ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో వివరించారు. వేల ఏళ్ల భారతీయ సంప్రదాయాలు మనకు నేర్పిన పాఠమిదేనని తెలిపారు. పాలనలో, పని సంస్కృతిలో దీన్ని భాగం చేసుకుని భారత్ ఆచరణలో చూపిందన్నారు.

అనుసంధానంతో అవకాశాలకూ కొత్త దారులు

దాదాపు 12–13 ఏళ్ల కిందటి వరకు భారత్‌లో మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ అందుబాటులో ఉండటమే ఒక రకమైన శక్తిగా భావించేవారు. 2014 తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక మొబైల్ డేటాను అందరికీ అందుబాటు ధరలోకి తేవడంపై భారత్ ప్రాధాన్యం ఇచ్చింది. ఫలితంగా నేడు చిన్న పట్టణంలోని విద్యార్థి డిజిటల్ విద్యను పొందగలుగుతున్నాడు. చిన్న గ్రామంలోని దుకాణదారు కొత్త వినియోగదారులను చేరుకోగలుగుతున్నాడు. యువత ఆన్‌లైన్‌లో కొత్త కోర్సుల్లో చేరగలుగుతోంది. అంటే భారత్‌లో కనెక్టివిటీ ప్రజలను మాత్రమే కాదు, మంచి అవకాశాలను కూడా అనుసంధానించింది. శక్తితో సాధికారత కల్పించడం అంటే ఇదే.

ఈ ఏడాది బ్లూమ్‌బర్గ్ ఎకానమీ ఫోరమ్ ప్రధాన అంశం ప్రపంచవ్యాప్తంగా కొత్తగా వెలుగులోకి వస్తున్న శక్తులపై దృష్టి సారించింది.

భారత్ ప్రారంభించిన కార్యక్రమాలు-

- అంతర్జాతీయ సౌర కూటమి
- విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమి.
- పెద్ద పులుల కూటమి (బిగ్ క్యాట్ అలయన్స్)
- అంతర్జాతీయ బయోఫ్యూయల్స్ కూటమి.
- ఇండియా మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎంఈసీ).
- సమష్టి ప్రయోజనమే లక్ష్యంగా మిషన్ లైఫ్ (లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్) కార్యక్రమాలు.

భారత్ ముందుకు తెచ్చిన భావనలు -

- వన్ సన్, వన్ వరల్డ్, వన్ గ్రిడ్.
- ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు. **ఇక్కడ కూడా ఇతరులను శక్తిమంతులను చేసేందుకే అధికారాన్ని ఉపయోగిస్తున్నారు.**

విదేశీ మారక నిల్వలు 700 బిలియన్ డాలర్లకు పైగా-

- ప్రస్తుతం భారత్ వద్ద 700 బిలియన్ డాలర్లకు పైగా విదేశీ మారక నిల్వలు ఉన్నాయి.
- ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత్ వృద్ధి రేటు 7.8%గా నమోదైంది.



ప్రతి యుగంలో శక్తికి వేర్వేరు వనరులు, నిర్వచనాలు ఉన్నాయి. అయితే 21వ శతాబ్దంలో, ముఖ్యంగా ఈ మూడో దశాబ్దంలో పెద్ద మార్పు చోటుచేసుకుంటోంది. నేడు సాంకేతిక పరిజ్ఞానం, డేటా, జ్ఞానం, ఆవిష్కరణలే శక్తికి మూలాలు.


నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి



ఆసియా క్రీడలు 2026లో భారత్ అద్భుత ప్రదర్శన

అద్భుత ప్రయాణం
చిరస్మరణీయ విజయం

క్రీడలు, క్రీడాకారుల సంక్షేమానికి దేశ అత్యున్నత నాయకత్వం.. ప్రాధాన్యమిచ్చి చొరవ తీసుకున్నప్పుడు గొప్ప ఫలితాలు వస్తాయి. అందుకే గత 12 ఏళ్లుగా భారత క్రీడాకారులు తమ అసాధారణ ప్రదర్శనతో అంతర్జాతీయ క్రీడా వేదికలపై దేశానికి కీర్తి తెచ్చిపెట్టారు. ఆసియా క్రీడలు 2026లోనూ ఈ ప్రస్థానం కొనసాగింది. భారత్ 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్య పతకాలతో పతకాల పట్టికలో నాలుగో స్థానాన్ని దక్కించుకుంది.



ఏషియన్ గేమ్స్ 2026లో భారత్ మొత్తం 85 పతకాలతో తన పోరాటాన్ని ముగించింది. భారత క్రీడాకారుల అద్భుత ప్రదర్శన, చరిత్రాత్మక విజయాలతో సాగిన ఈ ప్రయాణం దేశ ప్రజలకు చిరకాలం గుర్తుండిపోతుంది. ఐచి–నగోయా క్రీడల్లో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో మొత్తం 85 పతకాలు సాధించిన భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. ఆసియా క్రీడల చరిత్రలో భారత్‌కు ఇది రెండో అత్యధిక పతకాల సంఖ్య. ముగింపు వేడుకల్లో క్రీడాకారుల పరేడ్ సహా సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించి క్రీడలను అధికారికంగా ముగించారు.



అథ్లెటిక్స్‌లో 24, షూటింగ్‌లో 15 పతకాలు సాధించిన భారత్

వ్యక్తిగత విభాగాల్లోనూ భారత క్రీడాకారులు పలు చరిత్రాత్మక విజయాలు సాధించారు. ఏషియన్ గేమ్స్ గోల్ఫ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకం గెలిచిన తొలి భారత మహిళగా ప్రణవి ఉర్స్ నిలిచారు. 17 ఏళ్ల కుంకుమ్ మోహద్ ఈ పోటీల్లో వ్యక్తిగత రికర్వ్ విభాగంలో స్వర్ణం సాధించిన తొలి భారత మహిళగా చరిత్ర సృష్టించారు. అలాగే మేరీ కోమ్ తర్వాత ఏషియన్ గేమ్స్ బాక్సింగ్‌లో స్వర్ణం గెలిచిన రెండో భారత మహిళగా లవ్లీనా బోర్గోహైన్ నిలిచారు. అథ్లెటిక్స్ లో భారత్ రికార్డు స్థాయిలో 24 పతకాలు, షూటింగ్‌లో 15 పతకాలు సాధించింది. స్వర్ణ పతకాల పరంగా ఆర్చరీ అత్యంత విజయవంతమైన క్రీడగా నిలిచింది. ఇందులో ఐదు స్వర్ణాలు వచ్చాయి.





ఆసియా క్రీడలు ముగిసిన ఈ సందర్భంగా దృఢసంకల్పం, ఉత్సాహం, అద్భుత క్రీడాస్ఫూర్తితో మన దేశానికి ప్రాతినిధ్యం వహించిన భారత బృందంలోని ప్రతి ఒక్కరికీ అభినందనలు. తమ విశేష ప్రదర్శనతో దేశానికి అపారమైన ఆనందాన్ని అందించిన పతక విజేతలందరికీ శుభాకాంక్షలు. రాబోయే సంవత్సరాల్లో మరింత గొప్ప విజయాలకు ఈ క్రీడలు స్ఫూర్తినివ్వాలని, క్షేత్రస్థాయిలో క్రీడలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షిస్తున్నాను.

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి.

భారత్‌కు చరిత్రాత్మక విజయాలు

జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ పాల్గొన్న పోటీల ప్రస్థానంలో ఎన్నో చరిత్రాత్మక మైలురాళ్లు నమోదయ్యాయి. వివిధ క్రీడల్లో గతంలో గెలిచిన టైటిళ్లను కూడా నిలబెట్టుకుంది. పురుషులు, మహిళల క్రికెట్ జట్లు తమ ఆసియా టైటిళ్లను కాపాడుకున్నాయి. పురుషులు, మహిళల కబడ్డీ జట్లు కూడా స్వర్ణ పతకాలు గెలిచాయి. పురుషుల హాకీ జట్టు మలేషియాపై 5-1తో గెలిచి తన టైటిల్ ను నిలబెట్టుకుంది. మహిళల హాకీ జట్టు ఫైనల్లో చైనాను 1-0తో ఓడించి 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ స్వర్ణ పతకాన్ని సాధించింది... ■





ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

''మన త్రివర్ణ పతాకానికి గౌరవం తెచ్చారు''

క్రీడాకారుల బృందంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖాముఖి

అక్టోబర్ 15 సాయంత్రం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ జాతీయ స్టేడియంలో 2026 ఆసియా క్రీడల్లో పాల్గొన్న భారత క్రీడాకారుల బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, వారి కోచ్‌లు, సహాయక సిబ్బంది, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధికారులు, వివిధ జాతీయ క్రీడా సమాఖ్యల ప్రతినిధులు, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మహిళల హాకీ జట్టు స్వర్ణ పతకం గెలిచి 44 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. క్రికెట్ లో మన పురుషులు, మహిళల జట్లు వరుసగా రెండోసారి స్వర్ణ పతకాలు సాధించాయన్నారు. వెయిట్ లిఫ్టింగ్ లోనూ 28 ఏళ్ల తర్వాత భారత్‌కు పతకం లభించిందన్నారు. మహిళా క్రీడాకారులను అభినందిస్తూ దేశం సాధించిన మొత్తం 85 పతకాల్లో 38 పతకాలను మన ఆడబిడ్డలే గెలుచుకున్నారని చెప్పారు. ఈ పతకాలు కేవలం సంఖ్యలు కావని... ఇవి 'నవ భారత' శక్తిమంతమైన రూపానికి నిదర్శనమని పేర్కొన్నారు.

గత 12 ఏళ్లుగా భారత్ ఎంతో ఓపికతో, కఠోర శ్రమతో తన క్రీడా వ్యవస్థను బలోపేతం చేస్తోంది

మీరు మన మువ్వన్నెల పతాకానికి మరింత గౌరవాన్ని తెచ్చి దాని ప్రతిష్ఠను నిలబెట్టారు. అందుకే మీ విజయం మీ ఒక్కరిది కాదు. దేశంలోని కోట్లాది ప్రజల విజయం. భారత ప్రజలందరి తరఫున మీ అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి



లద్దాఖ్ ప్రగతికి సరికొత్త ఊతం

యువత అభివృద్ధే లక్ష్యంగా లద్దాఖ్‌లో అభివృద్ధి, సాధికారత దిశగా కొత్త శకం ప్రారంభమవుతోంది. నాణ్యమైన విద్యను అందించేందుకు లేహ్‌లో భారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మిస్తున్నారు. ఐఐటీ జమ్మూ, ఐఐఎం జమ్మూ శాటిలైట్ క్యాంపస్‌ల ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే కొత్త విమానాశ్రయ టెర్మినల్ ఈ అభివృద్ధికి మరింత బలం చేకూరుస్తుంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 15న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రూ.3,350 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు...

పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. లద్దాఖ్ కొత్త తరంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ ప్రాంత యువత నాణ్యమైన విద్యను పొందేలా, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకునే అవకాశాలు దక్కేలా, ఇతర నగరాలపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. లేహ్‌లో భారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మాణంతో పాటు ఐఐటీ జమ్మూ, ఐఐఎం జమ్మూ శాటిలైట్ క్యాంపస్‌ల ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. దీంతో లద్దాఖ్ యువతకు తమ ప్రాంతంలోనే ఉన్నత విద్య, పరిశోధన, కొత్త నైపుణ్యాల అభ్యాసానికి మెరుగైన అవకాశాలు లభిస్తాయని వివరించారు.

స్థానిక పర్యావరణాన్ని జాగ్రత్తగా కాపాడుతూనే లద్దాఖ్‌లో ఆధునిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దాదాపు రూ.2,500 కోట్ల వ్యయంతో నిర్మించిన నిమ్ము-పదుమ్-దర్చా రహదారిని ప్రధాన మంత్రి మోదీ లద్దాఖ్‌కు అంకితం చేశారు. గతంలో దాదాపు 12 గంటలు పట్టే ప్రయాణాన్ని ఇప్పుడు సుమారు 3 గంటల్లో పూర్తి చేయవచ్చు. దీనివల్ల ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు ఈ ప్రాంతంలో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు గణనీయంగా పుంజుకుంటాయి.

లద్దాఖ్‌కు రూ.3,350 కోట్ల విలువైన 5 ప్రధాన ప్రాజెక్టులు

- నిమ్ము-పదుమ్-దర్చా రహదారి: 298 కి.మీ. పొడవైన వ్యూహాత్మక రహదారిని దేశ ప్రజలకు అంకితం చేశారు.
- కొత్త విమానాశ్రయ టెర్మినల్: కుషోక్ బకులా రింపోచీ విమానాశ్రయంలో రూ.640 కోట్లతో నిర్మించిన ఆధునిక 23,800 చదరపు మీటర్ల టెర్మినల్ అందుబాటులోకి వచ్చింది. (ఏటా 35 లక్షల మంది ప్రయాణికుల సామర్థ్యం)
- విద్యుత్, ఇంధనం: 9 మెగావాట్ల హాను చిన్న జలవిద్యుత్ ప్రాజెక్టు, 66 కేవీ డబుల్ సర్క్యూట్ దాహ్-హాను-ఖలాత్సే ట్రాన్స్‌మిషన్ లైన్ ప్రారంభం.
- జల సంరక్షణ: హిమ్ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా 40 గ్రామాల్లో అభివృద్ధి చేసిన 40 జలాశయాలను దేశ ప్రజలకు అంకితం చేశారు.

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.



వారసత్వాన్ని కాపాడుతూ..

భవిష్యత్తును తీర్చిదిద్దుతూ...

భారత్ తన వారసత్వాన్ని గౌరవిస్తూ, భవిష్యత్తు ఆశలు, ఆకాంక్షలను సాకారం చేసుకునే దిశగా వేగంగా పురోగమిస్తోంది. కాశీ తమిళ సంగమం వంటి కార్యక్రమాలు సాంస్కృతిక అనుబంధాలను బలోపేతం చేస్తుండగా ఆధునిక రైల్వేలు, జాతీయ రహదారులు రాష్ట్రాల అభివృద్ధికి ఊతమిస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెన్నై పర్యటనలో తమిళనాడు కోసం రూ.13,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి, బ్రెయిన్ రీసెర్చ్ సెంటర్‌ను దేశ ప్రజలకు అంకితం చేశారు. అలాగే జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ స్కూల్ స్వర్ణోత్సవాల్లో యువతను ఉద్దేశించి ప్రసంగించారు. దేశానికి అపారమైన సామర్థ్యం ఉందని చెబుతూ తమ భవిష్యత్తు గురించి పెద్ద లక్ష్యాలతో ఆలోచించాలని సూచించారు..

భారత్ సహా ఏ దేశ పురోగతికైనా పటిష్ఠ మౌలిక సదుపాయాలే ప్రధాన ఆధారం. యువతే దేశ భవిష్యత్తు నిర్మాతలు. అందుకే భావితరాల కోసం రైల్వేలు, మెట్రో వ్యవస్థలు, జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు వంటి భారీ మౌలిక సదుపాయాలను రికార్డు స్థాయిలో అభివృద్ధి చేస్తూనే భారత్ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్య, పరిశోధన సంస్థలను ఏర్పాటు చేస్తోంది. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. భారతదేశం తన సాంస్కృతిక శక్తి నుంచి స్ఫూర్తి పొందుతోందని, శాస్త్రీయ పురోగతితో ముందడుగు వేస్తోందని, ఆధునిక మౌలిక సదుపాయాలతో కొత్త అవకాశాలు సృష్టిస్తోందని చెప్పారు. మన వారసత్వం, భావి ఆకాంక్షలు కలిసికట్టుగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.

గత దశాబ్దంలో భారత్ దేశవ్యాప్తంగా మెట్రో రైలు వ్యవస్థను భారీగా విస్తరించింది. 2014లో కేవలం ఐదు నగరాల్లోనే మెట్రో సేవలు ఉండగా ఇప్పుడు 25 నగరాలకు విస్తరించాయి. మెట్రో నెట్‌వర్క్ 250 కి.మీ. నుంచి 1,100 కి.మీ.కు పెరిగింది. చెన్నై మెట్రో కొత్త విస్తరణతో ఈ నెట్‌వర్క్ మరింత పెరగనుంది.

నౌకాయాన రంగాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం

బలమైన మంత్రం: రాష్ట్రాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

- చెన్నైలో రూ.13,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, పలు ప్రాజెక్టులను దేశ ప్రజలకు అంకితం చేశారు.
- ఈ ప్రాజెక్టుల్లో మెట్రో రైలు, జాతీయ రహదారులు, రైల్వేలు, నౌకాశ్రయాలు, పెట్రోలియం, విద్య వంటి వివిధ రంగాలు ఉన్నాయి.
- చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టు (ఫేజ్-2)లో పూనమల్లీ-వడపళని మార్గాన్ని ప్రారంభించి, మెట్రో రైలులో ప్రయాణించారు.
- తమిళనాడులో దాదాపు రూ.3,700 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, పలు ప్రాజెక్టులను ప్రారంభించారు.
- కారైకాల్-పేరళం రైల్వే లైన్ సహా రూ.750 కోట్లకు పైగా విలువైన రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను దేశ ప్రజలకు అంకితం చేశారు.
- కోయంబత్తూరు, పరిసర ప్రాంతాల్లో మూడు రైల్ ఓవర్ బ్రిడ్జిలను దేశ ప్రజలకు అంకితం చేశారు; పళని, వెల్లూరు కంటోన్మెంట్, అంబాసముద్రం, పరమకుడి, నామక్కల్ లోని ఐదు అమృత్ భారత్ స్టేషన్లను కూడా ప్రారంభించారు.
- చెన్నై పోర్ట్, కామరాజర్ పోర్ట్, వి.ఓ. చిదంబరనార్ పోర్ట్ లకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రారంభించి, మరికొన్నింటికి శంకుస్థాపనలు చేశారు.
- ఐఐటీ మద్రాస్ లోని సుధా గోపాలకృష్ణన్ బ్రెయిన్ సెంటర్‌ను దేశ ప్రజలకు అంకితం చేసి, వినూత్నమైన అంతర్జాతీయ శాస్త్రీయ మిషన్‌ను ప్రారంభించారు. గర్భస్థ శిశువు దశ నుంచి వృద్ధాప్యం వరకు జీవితంలోని వివిధ దశలకు చెందిన 100కు పైగా మానవ మెదళ్లను కణస్థాయిలో త్రీడీ మ్యాప్ లుగా రూపొందించడం ఈ మిషన్ లక్ష్యం.



ఈ 25 ఏళ్లలో ప్రజాస్వామ్యానికి చెందిన రెండు మూలస్తంభాలపై నా విశ్వాసం మరింత బలపడింది. మొదటిది దేశ ప్రజలు, రెండోది సహకార సమాఖ్య విధానం. రాష్ట్రాల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమనే మంత్రం నాకు మార్గదర్శకంగా నిలిచింది.

నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

- స్టాక్ ప్రభావిత మెదళ్లలోని 1,000కు పైగా సూక్ష్మ విభాగాల సమగ్ర వివరాలతో రూపొందించిన తొలి మానవ ఇస్కీమిక్ స్ట్రోక్ అట్లాస్ 'సీ-స్ట్రోక్'ను విడుదల చేశారు.

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.


నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలను కూడా బలోపేతం చేస్తోంది. ప్రభుత్వ అధినేతగా తన 25 ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న ప్రధాని, రాష్ట్ర స్థాయిలో పనిచేసిన అనుభవం జాతీయ స్థాయిలో తన దార్శనికతను తీర్చిదిద్దిందన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేయడం ద్వారా రాష్ట్రాల ఆశలు, ఆకాంక్షలను అర్థం చేసుకోగలిగానని చెప్పారు. అందుకే ప్రధాన మంత్రి అయిన తర్వాత ఆ ఆకాంక్షలను నెరవేర్చడమే కాకుండా, ప్రతి రాష్ట్రం తన అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేలా కృషి చేశానని వివరించారు.

ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు చూపగల సామర్థ్యం భారత యువతకు ఉంది

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెన్నైలోని జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ మెట్రిక్యులేషన్ ప్రాథమికోన్నత పాఠశాల స్వర్ణోత్సవాల్లో పాల్గొన్నారు. "सा विद्या या विमुक्तये" (విముక్తిని కలిగించేదే నిజమైన విద్య) అనే ఆదర్శ వాక్యం స్ఫూర్తితో సమాజానికి విలువైన సేవలు అందించే విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఈ పాఠశాల కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, నేటి యువత 'వికసిత భారత్' లక్ష్యసాధనలో చోదకశక్తిగా నిలవాలన్న



గత దశాబ్దంలో విద్యా మౌలిక సదుపాయాల బలోపేతం



- కొత్తగా పలు ఐఐటీలు, ఐఐఎంలు, ఐఐఐటీలు, ఎయిమ్స్ సంస్థలను కూడా ఏర్పాటు చేశారు



2036 ఒలింపిక్స్ కు ఆతిథ్యమివ్వాలనే సంకల్పం

క్రీడలను కేవలం వినోదంగా కాకుండా మంచి ఉద్యోగ అవకాశంగా భావించేలా దేశం కొత్త క్రీడా మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేస్తోంది. మెరుగైన శిక్షణ, సహకారం అందిస్తోంది. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యమివ్వడానికి దేశం ముమ్మరంగా సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యువతకు తెలిపారు. అదే సమయంలో 2036 ఒలింపిక్స్ కు ఆతిథ్యమివ్వాలనే ప్రతిష్ఠాత్మక కలను సాకారం చేసుకునే దిశగా సాగుతోందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రధాన అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఆతిథ్యమివ్వడం యువతకు అద్భుతమైన వేదికను అందిస్తుందని, వారి సామర్థ్యాలను పెంచుతుందని, ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని వివరించారు.



“‘వికసిత భారత్’ లక్ష్య సాధనలో నేటి యువత చోదకశక్తిగా నిలవాలనుకుంటోంది. వికసిత భారత్‌కు అవసరమైన కొత్త ఆలోచనలు, పరిష్కారాలు దేశ భవిష్యత్తునే కాదు, మొత్తం ప్రపంచ భవిష్యత్తును కూడా తీర్చిదిద్దుతాయి.

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

బలమైన ఆకాంక్షతో ఉందన్నారు. ఈ జాతీయ లక్ష్యాన్ని సాధించేందుకు అవసరమైన కొత్త ఆలోచనలు, పరిష్కారాలు దేశ భవిష్యత్తునే కాకుండా ప్రపంచ భవిష్యత్తును కూడా తీర్చిదిద్దుతాయని చెప్పారు. నేడు ప్రపంచం పరిష్కారాల కోసం ఎదురుచూస్తోందని, వాటిని అందించే సామర్థ్యం యువతకు ఉందని పేర్కొన్నారు.

ఓ ప్రసిద్ధ కవి మంత్రం ‘अचमल्लिई, अचमल्लिई’ (భయపడొద్దు, భయపడొద్దు)ను ఆచరించాలని ప్రధాని నరేంద్ర మోదీ యువతకు పిలుపునిచ్చారు. తమ ఆలోచనలు, కలలను సాకారం చేసుకునేందుకు గొప్ప ఉత్సాహంతో ముందుకు సాగాలని చెప్పారు. పెద్ద కలలు కనాలని, భిన్నంగా ఆలోచించాలని, నిర్భయంగా వ్యవహరించాలని ప్రోత్సహించారు.●

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

భారత తొలి మహిళా ఎయిర్ మార్షల్



భారత వైమానిక దళంలో 1968లో చేరిన డాక్టర్ పద్మావతి బందోపాధ్యాయ్ దేశ తొలి మహిళా ఎయిర్ మార్షల్‌గా గుర్తింపు పొందారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు భారత వైమానిక దళ వైద్య విభాగంలో సేవలందించిన ఆమె 1971 భారత్-పాకిస్థాన్ యుద్ధంలో పాల్గొన్నారు. ఆమె విశిష్ట సేవలకు గాను.. విశిష్ట సేవా పతకం లభించింది. ఉత్తర ధ్రువంలో శాస్త్రీయ పరిశోధనలు చేసిన తొలి భారత మహిళగా గుర్తింపు పొందారు. మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ పద్మావతి బందోపాధ్యాయ్ దేశ ప్రజలకు, ముఖ్యంగా ఆడబిడ్డలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు...



జననం: నవంబర్ 4, 1944

డాక్టర్ పద్మావతి బందోపాధ్యాయ్ 1944 నవంబర్ 4న ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో జన్మించారు. చిన్నతనంలోనే వైద్యురాలు కావాలని ఆశించారు. అనంతరం పుణెలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజీలో చేరి, 1968లో భారత వైమానిక దళంలో ప్రవేశించారు. ఆకాశంలో విహరించాలనే కల కూడా ఆమెకు ఉండేది. ఆమె వైమానిక దళంలో చేరిన రోజుల్లో మహిళలు ఆ దళంలో పనిచేస్తారని చాలామంది ఊహించి కూడా ఉండకపోవచ్చు.

1971 యుద్ధ సమయంలో ఆమె తన భర్తతో కలిసి సరిహద్దుల్లో విధులు నిర్వర్తించారు. అక్కడున్న సిబ్బందిలో ఏకైక మహిళ ఆమెనే. బంకర్ లో నివసించారు. 1971 భారత్–పాకిస్థాన్ యుద్ధంలో ఆమె చూపిన విశేష సేవలకు విశిష్ట సేవా పతకం (వీఎస్ఎం) లభించింది. 2002లో ఎయిర్ వైస్ మార్షల్ (టూ స్టార్ ర్యాంక్) హోదాకు పదోన్నతి పొందిన తొలి మహిళా అధికారిగా నిలిచారు. అంతేకాదు, ఎయిర్ కమోడోర్ హోదాకు పదోన్నతి పొందిన తొలి మహిళా అధికారిగానూ, ఉత్తర ధ్రువంలో శాస్త్రీయ పరిశోధనలు చేసిన తొలి భారత మహిళగానూ చరిత్ర సృష్టించారు. డాక్టర్ పద్మావతి బందోపాధ్యాయ్ డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజీ కోర్సును పూర్తి చేసిన తొలి మహిళా అధికారి కూడా.

వైద్య రంగంలో పద్మావతి బందోపాధ్యాయ్‌కు పద్మశ్రీ పురస్కారం ప్రకటిస్తున్నట్లు 2020 జనవరి 25న వెల్లడించారు. అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పురస్కార ప్రదానోత్సవంలో ఆమెకు పద్మశ్రీ పౌర పురస్కారాన్ని అందజేశారు. ఈ గౌరవం అందుకున్న సందర్భంగా భారత ప్రభుత్వానికి, ప్రధానమంత్రికి, హోం మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు 12 ఏళ్లుగా టెలీమెడిసిన్ ద్వారా పశ్చిమ ఉత్తరప్రదేశ్ లోని రోగులకు సేవలందిస్తున్నానని చెప్పారు. వారంలో మూడు రోజులు ఈ సేవలకు కేటాయించి, 80 నుంచి 100 మంది రోగులకు చికిత్స అందిస్తున్నానని వివరించారు. వారాంతాల్లో తన ఇంటి వద్ద నిరుపేద పిల్లలకు సైన్స్, గణితం బోధించేవారు. వారి ఆశీస్సుల వల్లనే తనకు పద్మశ్రీ గౌరవం లభించిందని ఆమె పేర్కొన్నారు. ●

అల్విదా..
నానా పటేకర్

మన ముప్పన్నెల పతాక గౌరవ ప్రతిష్ఠల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అసాధారణ కళాకారుడు నానా పటేకర్ అక్టోబర్ 8న దివికేగారు. విభిన్న పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న నానా, సంప్రదాయ పరిమితులకు ఏనాడూ లోబడలేదు. స్వేచ్ఛా విహంగంలా సినీరంగంలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. తన సినిమాల ద్వారా సమాజంలోని అస్తవ్యస్త పరిస్థితులపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మరణం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు, ఇతర విశిష్ట వ్యక్తులు నివాళులర్పించారు.



జననం: జనవరి 1, 1951
మరణం: అక్టోబర్ 8, 2026

హిందీ, మరాఠీ చిత్రసీమల్లో పేరొందిన నటుడు నానా పటేకర్ దశాబ్దాల సినీ ప్రస్థానంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. సమాజంపై చెరగని ముద్ర వేశారు. సామాజిక దురాచారాలపై పోరాడిన నిజమైన 'క్రాంతివీర్' ఆయన. ఆయన మౌనం ఎంత ప్రభావవంతంగా ఉండేదో, మాట అంత శక్తిమంతంగా ఉండేది. దేశ వ్యతిరేక శక్తులను అరికట్టాలనే అభిప్రాయాన్ని ఆయన బలంగా సమర్థించారు. 'పరిందా', 'క్రాంతివీర్', 'అబ్ తక్ ఛప్పన్', 'వెల్‌కమ్' వంటి చిత్రాల్లో నటనకు విశేష ప్రశంసలు అందుకున్నారు. భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది.

దేశసేవపై నానా పటేకర్‌కు ఉన్న మక్కువ అపారమైనది. 'ప్రహార్' చిత్రానికి దర్శకత్వం వహించి నటించేందుకు సిద్ధమయ్యే క్రమంలో టెరిటోరియల్ ఆర్మీలో మూడేళ్ల పాటు కఠిన సైనిక శిక్షణ పొందారు. సైన్యంలో గౌరవ కెప్టెన్ హోదా, ఆ తర్వాత మేజర్ హోదా పొందారు. విశేషమేమిటంటే 1999 కార్గిల్ యుద్ధ సమయంలో క్విక్ రియాక్షన్ టీమ్ లో చేరి, మరాఠా లైట్ ఇన్‌ఫాంట్రీ రెజిమెంట్ తో కలిసి దేశసేవ కోసం యుద్ధరంగంలోని ముందు వరుసలకు వెళ్లారు.●

"నానా పటేకర్‌జీకి ఉన్నంత లోతైన నటనా సారభం, ప్రత్యేకత, గంభీరమైన వ్యక్తిత్వం కలిగిన నటులు చాలా అరుదు. ప్రతి పాత్రలోనూ ఆయన విభిన్న ప్రతిభను, సృజనాత్మకతను చూపించారు. తరతరాల పాటు గుర్తుండిపోయే పాత్రలను మనకు అందించారు. స్పష్టమైన, సూటైన అభిప్రాయాల కారణంగానూ ఆయనను అందరూ అభిమానించేవారు. తన మనసులోని మాటను చెప్పడానికి ఎప్పుడూ వెనుకాడలేదు.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

"భారతీయ సినీరంగ దిగ్గజ నటుడు నానా పటేకర్‌జీ మరణం కళా ప్రపంచానికి తీరని లోటు.

- అమిత్ షా, కేంద్ర హోం మంత్రి



Narendra Modi ✓
@narendramodi


25 वर्षों का जनविश्वास मेरे लिए और अधिक ऊर्जा के साथ काम करने की प्रेरणाशक्ति है। ईश्वररूपी जनता-जनार्दन के लिए मेरा एक ही संकल्प है कि मैं देशवासियों की और अधिक सेवा करूं।

Gratitude to everyone for their blessings and wishes. What greater strength can there be than the trust and affection of 140 crore Indians?



Rajnath Singh ✓
@rajnathsingh

देश की सुरक्षा के लिए हमारी Defence Industry की Surge Capacity और Production Capacity का मजबूत होना जरूरी है। हमारी प्रतिभा, युवा शक्ति और Policy Support हमारी ताकत हैं। सरकार हमेशा Defence Industry के साथ खड़ी है, ताकि जरूरत पड़ने पर उत्पादन तेजी से बढ़ाया जा सके और देश हर चुनौती के लिए तैयार रहे।



Amit Shah ✓ @AmitShah

मोदी सरकार में सहकारिता ग्रामीण अर्थव्यवस्था व महिला सशक्तीकरण का सशक्त माध्यम बन रही है। चाहे श्वेत क्रांति 2.0 की शुरुआत हो या PACS को बहुउद्देश्यीय बना डेयरी से जोड़ना हो, सहकारिता का सबसे बड़ा लाभ सहकारी डेयरी क्षेत्र को मिल रहा है।

आज भोपाल में आयोजित राज्य स्तरीय गोपालक सम्मेलन में प्रदेशभर से आए पशुपालकों से संवाद किया। इस अवसर पर गोपालक दीदियों का सम्मान किया, डॉ. भीमराव अंबेडकर कामधेनु योजना के तहत लाभ वितरित किए तथा मोरवन प्रोजेक्ट के अंतर्गत नगर वन विकसित करने के लिए KRIBHCO एवं मध्य प्रदेश राज्य जैवविविधता बोर्ड के बीच MOU भी हुआ।



Nitin Gadkari ✓ @nitin_gadkari

हवा में उडनेवाली बस.. (Skybus), यह सिर्फ एक नई Transport Technology नहीं...

यह उस 🇮🇳 भारत की कल्पना है,
जहां Innovation का उद्देश्य सिर्फ गति नहीं, बल्कि जनसेवा, सुविधा और बेहतर भविष्य है।

नई सोच।
नई तकनीक।
नई ऊँचाई।
और गतिशील 🇮🇳भारत का भविष्य - SKY BUS



Kiren Rijiju ✓ @KirenRijiju ·

SIR प्रक्रिया में 13 करोड़ वोटर कटने का दावा भ्रामक है!
प्रक्रिया के दौरान करीब 13 करोड़ नाम ड्राफ्ट स्तर पर मृत, अनुपस्थित/अप्राप्य, स्थायी रूप से स्थानांतरित या दोहरी प्रविष्टि जैसी श्रेणियों में चिह्नित किए गए हैं। इन्हें 13 करोड़ अंतिम विलोपन बताना सही नहीं है।
ड्राफ्ट सूची सभी राजनीतिक दलों के BLA के साथ साझा की गई है और पात्र मतदाताओं को दावा-आपत्ति दर्ज कराने का अवसर दिया गया है।
तथ्यों को समझें, भ्रम से बचें और लोकतांत्रिक प्रक्रिया पर विश्वास रखें।



Arjun Ram Meghwal ✓
@arjunrammeghwal

न्यायिक प्रक्रियाओं में तेजी लाने, मामलों का समयबद्ध निस्ता सुनिश्चित करने तथा justice distribution system को अधिक प्रभावी बनाने हेतु संबंधित अधिकारियों को आवश्यक दिशा-निर्देश दिए।

#JusticeDelivery #JudicialReforms

In world of uncertainty, India offers reliability, stability: PM

'We Don't Grow At Anyone's Cost. We Grow With World, For World'

TIMES NEWS NETWORK

New Delhi: PM Narendra Modi Tuesday sought to position India as a trusted ally while stating that supply chains, energy, minerals, payment systems, and technology are increasingly becoming instruments of pressure and dominance and the routes created by globalisation over the past decades have become chokepoints in several cases.

"One of the biggest questions facing the world today is that of trust, of confidence — the confidence that supplies will continue uninterrupted in times of need. We do not grow at anyone's cost. We grow with the world, and for the world," the PM said at a Bloomberg event. He pitched India's expanding economic and technological capabilities to address global challenges during geopolitical tensions, supply-chain disruptions and growing competition for strategic resources.

The PM also said that India's economic growth is anchored in strong fundamentals, financial resilience and a sustained reform drive, as he cited the 7.8% growth recorded in the June quarter. Modi placed India as a global economic and technology power that seeks to help other countries prosper rather than growing at their expense.

"It is because of this strength that India's sovereign ratings are being upgraded. In a world filled with uncertainty, India offers the assurance of reliability and stability," he said, highlighting GST, labour reforms and steps to make it easier to do business. "We are pursuing reforms with a clear policy direction. India's reform express continues to move ahead at high speed. For us, reforms are not a compulsion. Reforms are our conviction," he said.



PM Modi with former UK PM Rishi Sunak in New Delhi Tuesday

Modi also said that the true measure of economic and technological strength lay not in the ability to control others but in creating opportunities for them, as he argued that India believes in the principle of "power to empower".

"Today, technology is power. Data is power. Knowledge is power. Innovation is power. But the real question is not who possesses power. Rather, the question is how that power is being used," he said, while highlighting the country's digital public infrastructure, affordable mobile data, digital payments and direct benefit transfer as examples of technology widening access to economic opportunities.

PM urges youth to upgrade skills, adapt to emerging technologies

EXPRESS NEWS SERVICE @ New Delhi

PRIME MINISTER Narendra Modi on Friday said that as technology evolves rapidly, young people must acquire new skills, upgrade their existing capabilities and adapt to emerging technologies.

Modi, who was interacting with representatives of Indian participants at the WorldSkills Competition held in Shanghai, also emphasised the need for coordinated efforts by youth, the government and training institutions to establish the country as a global hub of skilled human resources.

Highlighting the importance of specialised skills, he asked young people to adapt to emerging technologies, develop skills in line with requirements of the global market, and contribute to improving India's skill training ecosystem through their experiences and suggestions, an official statement said.



PM Modi interacts with the Indian Team of WorldSkills Shanghai 2026 in Delhi | PTI

Underlining the objective behind establishing a separate Ministry for Skill Development, he said the skill training institutions are no less important than the IITs and IIMs.

Modi encouraged the participants to share their experiences and suggestions with the government to help improve India's skill training system, the statement said.

WorldSkills is a leading international skills competition, bringing together young professionals to demonstrate excellence in a wide range of vocational and technical skills.

During the interaction with Modi, the participants shared their experiences from the competition. They also discussed the importance of adapting to new tools and software.

Empowering States is key to Viksit Bharat: PM

DEVELOPMENT MANTRA. Always committed to cooperative federalism, says Modi at the inauguration of projects totalling ₹13,000 crore in Chennai

Our Bureau
Chennai

Prime Minister Narendra Modi on Sunday said empowering States was central to India's development, emphasising that the country's progress depended on enabling individual States to achieve their aspirations.

Addressing a gathering in Chennai at the launch of over ₹13,000 crore worth of development projects at IIT Madras, Modi said his experience as a Chief Minister had strengthened his understanding of the expectations of States and shaped his approach towards cooperative federalism.

Modi inaugurated the 15-km Poonamallee-Vadapalani stretch of Phase II of the Chennai Metro Rail Project, built at a cost of around ₹4,900 crore and laid the foundation stone for and dedicated various development projects. "I have always carried the mantra of developing the country through the development of the State," he said in the presence of Tamil Nadu Chief Minister C Joseph Vijay. The PM said changes in governments had not altered his commitment to the State's development.

"In the last 25 years, I have always accorded topmost importance to national progress and cooperative federalism. I have had the honour of working with Jayalalithaa, Karunanidhi-ji, O Panneerselvam, Edappadi K Palaniswami, MK Stalin and now Vijay. My commitment to the development of Tamil Nadu and to serving its people has always remained unwavering," he said

PM noted that initiatives such as Make in India and Vocal for Local were benefiting industries in the State. The Centre was working to strengthen the entire manufacturing chain, from components and technology to finished products, he said.



Prime Minister Narendra Modi and Tamil Nadu Chief Minister C Joseph Vijay in Chennai on Sunday

KEY PROJECTS

The Centre is investing around ₹17,000 crore to develop the VO Chidambaranar Port in Thoothukudi as a megacontainer and green energy hub. Once completed, the project will enable ultra-large container vessels to call at the port, strengthening Tamil Nadu's links with global trade, Modi said.

Reiterating the need for collaboration between the Centre and States, Modi said the Union government was committed to providing the support needed for Tamil Nadu's continued development.

Modi laid the foundation stone of and inaugurated key National Highway projects, including the 36-km, four-laned Vaduguppatti-Therkuvengunallur section of NH-744, worth around ₹3,700 crore. He also laid the foundation stone of the Group II/III Lube Oil Base Stocks (LOBS) project at the existing Manali Refinery of Chennai Petroleum Corporation Limited (CPCL) in Chennai costing around ₹1,620 crore. At IIT-Madras, Modi dedicated to the nation the Sudhu Gopalakrishnan Brain Centre (SGBC) at IIT Madras.

Clear metro phase III, release ₹5,110 cr education funds: TN CM

Chief Minister C Joseph Vijay urged the Centre to expedite approvals for key infrastructure projects in the State, including the Chennai Metro Rail Phase III, metro rail projects in Coimbatore and Madurai, and high-speed rail corridors connecting Chennai with Kanyakumari and Coimbatore. He also sought the release of ₹5,110 crore in pending central funds under the Samagra Shiksha scheme without any conditionalities.

Addressing an event in Chennai on Sunday where the PM launched development projects worth ₹13,000 crore, CM Vijay emphasised the role of States in the country's development.

Tamil Nadu had consistently contributed to India's economic, social and cultural progress, cooperation between the Union and State governments should translate into tangible benefits for people, Vijay said.

Vijay also asked the Prime Minister to reconsider the proposals for metro rail projects in Coimbatore and Madurai, citing the future development and economic growth of western and southern Tamil Nadu. He sought approval for an inter-State metro rail link between Hosur in Tamil Nadu and Bommasandra in Karnataka.

Vijay urged the Centre to accord priority to the Godavari–Cauvery river linking project and take it up as a national project.

India and Canada together contributing to prosperous, stable world: Modi to Carney

Suhasini Haidar
NEW DELHI

India and Canada are together contributing to a "more stable and prosperous world", said Prime Minister Narendra Modi after a call with Canadian Prime Minister Mark Carney, during which they agreed to conclude a trade agreement soon.

The phone call on Tuesday night came even as senior Canadian Ministers, including Foreign Minister Anita Anand and Minister of International Trade Maninder Sidhu, are in Delhi for talks with their counterparts – External Affairs Minister S. Jaishankar and Commerce Minister Piyush Goyal – and law enforcement", without mentioning the Nijjar killing case that had led to the suspension of relations between the two nations from 2023 to 2025.



Narendra Modi and Mark Carney shake hands during the 2025 G20 Summit. FILE PHOTO

On Wednesday morning, Ms. Anand and Mr. Jaishankar will be part of a panel discussion to discuss

tive". "We agreed to build on the positive momentum in India-Canada ties and work towards concrete outcomes across key areas of our Strategic Partnership, including trade, energy, technology, security and people-to-people ties," Mr. Modi said in a post on social media.

The Canadian Prime Minister's office put out a more detailed readout of the conversation, adding that the two leaders had discussed defence and security as well as reaffirmed their commitment to conclude negotiations on the Comprehensive Economic Partnership Agreement (CEPA) at the "earliest opportunity," and to double

పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్ డే - 12 నవంబర్

ప్రజా చైతన్యం, ప్రజాస్వామ్యం,


సంభాషణల దిశగా ఒక మహోజ్వల ప్రస్థానం

జాతిపిత మహాత్మా గాంధీ 1947 నవంబర్ 12న ఆల్ ఇండియా రేడియో (ఆకాశవాణి) ద్వారా చేసిన చరిత్రాత్మక ప్రసంగానికి గుర్తుగా ప్రతి ఏటా పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్ డే నిర్వహిస్తున్నారు. 2000 సంవత్సరంలో అప్పటి సమాచార, ప్రసార శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ ఈ ప్రత్యేక రోజును పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్ డేగా జరుపుకోవాలని ప్రకటించారు. అప్పటి నుంచి ఏటా ఆకాశవాణి భవన్‌లో ప్రత్యేక కార్యక్రమాలు, వేడుకలతో ఈ రోజును నిర్వహిస్తున్నారు...

నిరాశ్రయులను ఉద్దేశించి బాపూజీ ప్రసంగం

- ఆ చరిత్రాత్మక రోజున దేశ విభజన కష్టాలను ఎదుర్కొంటూ కురుక్షేత్రలో ఆశ్రయం పొందిన నిర్వాసితులను ఉద్దేశించి బాపూజీ ప్రసంగించారు.
- ఆయన సందేశానికి గుర్తుగా ఆ స్టూడియోకు ఇప్పుడు 'బాపూ స్టూడియో' అని పేరు పెట్టారు.
- ఈ సందర్భంగా ఆకాశవాణి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. వాటిలో బాపూజీకి ఇష్టమైన భజనల ఆలాపన కూడా ఉంటుంది.





"మీ మధ్య దాదాపు రెండున్నర లక్షల మంది శరణార్థులు ఉన్నారని, ఇంకా చాలామంది వస్తున్నారని విన్నప్పుడు నాకు ఎంతో బాధ కలిగింది... నా మనసు చలించిపోయింది. మీ దగ్గరకు వచ్చి మిమ్మల్ని పరామర్శించాలని బలంగా అనిపించింది.

- మహాత్మా గాంధీ (ఆల్ ఇండియా రేడియో ప్రసంగం, 12 నవంబర్ 1947)

న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI NO.: DELTEL/2020/78829 NOVEMBER 1-15, 2026
RNI Registered No DELENG/2020/78811 (Publishing Date: October 19, 2026 Pages: 52)

EDITOR IN CHIEF
Dhirendra Ojha
Principal Director General
Press Information Bureau, New Delhi

PUBLISHER:
Kanchan Prasad
Director General, on behalf of
Central Bureau Of Communication

PUBLISHED FROM:
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003